## 11న మండల
# పరిషత్ సర్వసభ్య సమావేశం
### కొయ్యూరు ఎంపీడీవో మేరీ రోజ్



**కొయ్యూరు,పెన్ పవర్ సెప్టెంబర్4:**
ఈనెల 11న మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్టు ఎంపీడీవో మేరీ రోజ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ బడుగు రమేష్ అధ్యక్షతన నిర్వహించనున్న ఈ సర్వసభ్య సమావేశానికి ఎంపీటీసీలు, జడ్పిటిసి, సర్పంచులు, తదితర ప్రజాప్రతినిధులు అలాగే మండలంలోని అన్ని శాఖల అధికారులు విధిగా పాల్గొనాలని ఆమె కోరారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# మెనూ పై ప్రశ్నిస్తే కొడుతున్నారు
# రోడెక్కిన విద్యార్థినులు

**కలెక్టర్ రావాలి – మాకు న్యాయం చేయాలంటూ నినాదం.**
**మెనూ ప్రకారం భోజన సౌకర్యం అమలు చేయడం లేదు.**
**రెండు వారాలుగా నాణ్యతలేని భోజనం.**
**(ఎస్ ఓ) ప్రత్యేక అధికారిని వెంటనే తొలగించాలి.**
**కిలగాడ కస్తూర్బాగాంధీ గురుకుల పాఠశాల విద్యార్థినులు.**
**ఎంపీడీవో, ఎస్సై హామీతో ఆందోళన**
**విరమించిన విద్యార్థినులు.**





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, సెప్టెంబర్ 04.**
తమ పాఠశాలలో విద్యార్థినులకు జరుగుతున్న ఘోర పరిస్థితులపై విద్యార్థినులు కదం తొక్కారు. పాఠశాలలో మెనూ ప్రకారం భోజన సౌకర్యం అమలు చేయడం లేదని, మెనూపై ప్రశ్నిస్తే తమను కొడుతున్నారని ఏకంగా రోడ్డెక్కి నిరసన కార్యక్రమం చేపట్టారు. తమ సమస్యను బహిర్గతం చేస్తే తప్ప సమస్య పరిష్కారం కాదని భావించి విద్యార్థినులు అందరూ కలిసి రోడ్డు మీద భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపట్టారు. వివరాలోకెళ్ళితే అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచంగిపుట్టు మండలం, కిలగాడ కస్తూర్బాగాంధీ గురుకుల పాఠశాల విద్యార్థినులు తమ పాఠశాలలో మెనూ ప్రకారం భోజనం అమలు చేయట్లేదని, మెనూ పై అడిగితే విద్యార్థినులను కొడుతున్నారని ఈ విధంగా నిరసన కార్యక్రమం చేపట్టినట్టు విద్యార్థులు తెలిపారు. పలువురు విద్యార్థినులు మాట్లాడుతూ గత రెండు వారాలుగా కూర, చారులో ఉప్పు, కారం సక్రమంగా ఉండటం లేదని, తక్షణమే పాఠశాల (ఎస్.ఓ) ప్రత్యేక అధికారిని తొలగించి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నమన్నారు. విద్యార్థినుల నిరసనతో మండల అధికార యంత్రంగం కదిలి వచ్చింది. కిలగాడ పంచాయితీ కేంద్రంలో పరిధిలో గల పెదబయలు – ముంచంగిపుట్టు ఆర్ అండ్ బి ప్రధాన రహదారిపై ఆందోళన కార్యక్రమం చేస్తున్న విద్యార్థులతో గిరిజన సంఘం నాయకులు ఎంఎం శ్రీను, కొర్ర త్రినాథ్ పలువురు పాఠశాలలో జరుగుతున్న పరిస్థితులను అడిగి తెలుసుకోని, పాఠశాల నిర్వహణ పరిస్థితులపై అగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డుపై బైఠాయించిన విద్యార్థినులు కలెక్టర్ రావాలి – న్యాయం చేయాలి, నాణ్యత లేని ఆహారం వద్దు – పౌష్టికాహారం ముద్దు, అంటూ పలు నినాదాలు చేస్తూ రోడ్డుపై మూడు గంటల పాటు బైటాయించారు. ఎస్ఓను తొలగిస్తే తప్ప తాము వెళ్ళేది లేదని, విద్యార్థులు నినాదాలు చేస్తూ భీష్మించుకొని కూర్చోవడంతో స్పందించిన మండల విద్యాశాఖాధికారి కె.కృష్ణమూర్తి, గర్ల్స్ చైల్డ్ డౌలప్మెంట్ ఆఫీసర్ (జిసిడివో) సూర్య కుమారి, మండల అభివృద్ధి అధికారి కె.కిరణ్ కుమార్, స్థానిక ఎస్ఐ కె.రవీంద్ర ఆందోళన శిబిరానికి చేరుకొని విద్యార్థినిలతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి నచ్చజెప్పడంతో ఆందోళన విరమించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థినిలు, ఉపాద్యాయులతో సమావేశమయ్యి జరిగిన ఘటనపై విచారించారు. విద్యార్థుల సమస్యలను విన్న జిసిడివో సూర్యకుమారి విద్యార్థుల సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. విద్యార్థినుల నిరసనకు గిరిజన సంఘంతో పాటు పలు పార్టీల నేతలు, విద్యార్థి సంఘాలు మద్దతుగా నిలిచాయి.





## పింఛన్ల బదిలీలకు అవకాశం కల్పించిన ప్రభుత్వం

**సచివాలయంలో బదిలీకై ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలి.**
**మండల పరిషత్ అభివృద్ధి అధికారి – కే. కిరణ్ కుమార్.**



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, సెప్టెంబరు 04**
పింఛన్ దారులకు ప్రభుత్వం శుభవార్త తెలియజేసింది. పింఛన్ల బదిలీలకు ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు ముంచంగిపుట్టు ఎంపీడీవో కే కిరణ్ కుమార్ తెలిపారు. బుధవారం ఆయన మీడియాకు విడుదల చేసిన పత్రిక ప్రకటనలో రాష్ట్రంలో పింఛన్ లబ్ధిదారులు వ్యక్తిగత కారణాలు, ఉపాధి లేదా ఇతరత్రా అవసరాల కోసం రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు వలస వెళ్లి అక్కడ నివసిస్తున్నవారు. ఆరోగ్య సమస్యలతో వేరే ప్రాంతంలో ఉన్నవారు పింఛన్లు తీసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఇలాంటి ఇబ్బందులను పరిగణలోకి తీసుకున్న ప్రభుత్వం పింఛన్ల బదిలీలకు అవకాశం కల్పించినట్టు ఆయన పేర్కొన్నారు. పింఛన్లు వేరే చోటుకి బదిలీ చేయాలనుకుంటున్నా లబ్ధిదారులు ప్రస్తుతం పింఛన్ అందుకుంటున్న సచివాలయంలో పింఛన్ల బదిలీ కొరకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ వెబ్ సైట్ లో బదిలీ ఆప్షన్ ఓపెన్ చేసింది కావున గ్రామ సచివాలయాలకు వెళ్లి దరఖాస్తు తో పాటు పెన్షన్ ఐడి, ఏ ప్రాంతానికి బదిలీ చేయాలనుకుంటున్నారో ఆ జిల్లా, మండలం, సచివాలయం పేర్లు ఇవ్వాల్సి ఉంటుందని, దీనితోపాటు ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ కూడ అందించాలన్నారు. దీంతో స్వగ్రామాలకు రాలేని వారు తాము ఉండే ప్రాంతంలోనే పెన్షన్ తీసుకోవచ్చు అన్నారు. ఈ సదుపాయం ప్రభుత్వ వెబ్ సైట్ లో అందుబాటులోకి రావడంతో స్వగ్రామాలకు రాలేనీ పింఛన్ గ్రాహకులు తమ ప్రస్తుత నివాస ప్రాంతానికి బదిలీ చేసుకోవడం ద్వారా పింఛన్ల పంపిణీ కి సహాయపడుతుందన్నారు.

## పుట్టినరోజు వేడుకలకు దూరంగా
# అయ్యన్నపాత్రుడు

**-అన్ని మండలాల్లో అభిమానుల సేవా కార్యక్రమాలు**
**-నెల జీతం వరద బాదితులకు సాయంగా ప్రకటించిన స్పీకర్**









**నర్సీపట్నం , పెన్ పవర్ (సెప్టెంబర్ 04) :**
విజయవాడలో వరద బీభత్సానికి ప్రజలు అల్లాడిపోతున్నందువల్ల పుట్టినరోజు వేడుకలకు సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్న విషయం తెలిసిందే. కుటుంబ సభ్యులతో కలిసి వేడుకలకు దూరంగా దైవదర్శనానికి వెళ్లినట్లు టిడిపి నాయకులు తెలిపారు. అయితే ఆయన అభిమానులు మాత్రం నాలుగు మండలాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించి అయ్యన్న పై అభిమానాన్ని చాటుకున్నారు. నర్సీపట్నం మున్సిపాలిటీ అడుగడుగున ఫ్లెక్సీలు, హోర్డింగులతో కలకలలాడింది. నర్సీపట్నం శివారు శ్రీశ్రీశ్రీ రమా సమేత సత్యనారాయణ స్వామి ఆలయ ప్రాంగణంలో మున్సిపాలిటీ టిడిపి ప్రధాన కార్యదర్శి గవిరెడ్డి వెంకటరమణ ఆధ్వర్యంలో మిత్రబృందం అయ్యన్నపాత్రుడు వయసుకు సరిపడా 68 మొక్కలను, అయ్యన్న మనవడు శివన్ పాత్రుడు వయసుకు తగ్గట్లుగా ఐదు మొక్కలను నాటి తమ అభిమానాన్ని చాటుకున్నారు. గొలుగొండ మండలంలో పార్టీ అధ్యక్షుడు నానిబాబు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. కేక్ కటింగ్ లు నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు. అన్నదానాలు నిర్వహించారు. వేములపూడి పంచాయతీలో పార్టీ అధ్యక్షుడు శ్రీరంగస్వామి, ఎంపీటీసీ సభ్యుడు బోళెం రాంప్రసాద్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. నర్సీపట్నం మున్సిపాలిటీ టిడిపి కౌన్సిలర్లు, నాయకులు ప్రభుత్వ హాస్పిటల్లో రోగులకు రొట్టె, పాలు, పండ్లు పంపిణీ చేశారు. పలు ఆలయాల్లో అభిషేకాలు, పూజలు నిర్వహించారు. టిడిపి నాయకుడు నేరెళ్ల రాజేష్ అయ్యన్న జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మిఠాయిలు పంచిపెట్టారు. వరద బీభత్సం నుండి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న బాధితులకు సాయంగా ఒక నెల జీతాన్ని ఇస్తున్నట్లు స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఓ ప్రకటనలో తెలిపారు.

## గుమ్మశిరగంపుట్టులో
# కోతకు గురైన రోడ్డు

**తీవ్ర భయాందోళనలో వాహన చోదకులు**
**సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతు పనులు వెంటనే చేపట్టాలంటున్న ప్రజలు**





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, సెప్టెంబర్ 04**
మండల పరిధిలో గల గుమ్మ శిరగంపుట్టులో ఆర్ అండ్ బి రోడ్డు వర్షాలకు కోతకు గురై ప్రమాదకరంగా మారాయి. దీంతో ఈ మార్గంలో ప్రయాణం ప్రమాద భరితంగా మారింది. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు వరదల కారణంగా జోలపుట్టు, డుడుమ కెళ్ళే ప్రధాన రహదారి కోతకు గురై ప్రమాదకరంగా మారడంతో ఈ మార్గంలో ప్రయాణించే వాహన చోదకులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. కించాయిపుట్టు పంచాయితీ, గుమ్మ సిరగంపుట్టు గ్రామ సమీపంలో ఆర్ అండ్ బి రోడ్డు కోతకు గురై మట్టి, కంకర కొట్టుకుపోయి రోడ్డు కోతకు గురై సుమారు పది అడుగుల గొయ్యి ఏర్పడింది. రోడ్డు కోతకు గురవ్వడంతో వాహనాలు రాకపోకల సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. ఈ మార్గం గుండా నిత్యం భారీ వాహనాలు రాకపోకలు కొనసాగిస్తుంటారు. రాత్రి సమయంలో వాహనాలు అదుపుతప్పి భారీ ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. సెల్ టవర్ల నిర్మాణ పనులు నిమిత్తం రహదారి పక్కన తీసిన గోతుల కారణంగా రహదారి అంచు కోతకు గురై వర్షాపు నీరు ప్రవేశించటంతో సుమారు పది అడుగుల భారీ గుంత ఏర్పడింది. పనసపుట్టు, జోల పుట్టు, మాకవరం, దోడిపుట్టు, వనుగుమ్మ, రంగభయాలు, బరడ, లక్ష్మీపురం, బుంగా పుట్టు తదితర పంచాయతీల ప్రజలకు ఇది ప్రధాన రహదారి కావడంతో ప్రతిరోజు మండల కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం రాకపోకలు కొనసాగిస్తుంటారు. ఆ సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి రోడ్డు మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టాలని స్థానిక ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

పెన్ పవర్

5 గురువారం, సెప్టెంబర్ 2024

# అయ్యన్న జన్మదిన సందర్భంగా గ్రామములో శ్రమదానం...

## వైబి పట్నంలో రోడ్డు మరమ్మత్తులు, పారిశుద్ధ్య పనులు...-మాజీ డిసిసిబి డైరెక్టర్ కూండ్రపు అప్పలనాయుడు...








**నాతవరం పెన్ పవర్ సెప్టెంబరు 04**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు 68వ జన్మదిన సందర్భంగా నాతవరం మండలం వైబి పట్నం గ్రామంలో బుధవారం నాడు మాజీ డిసిసిబి డైరెక్టర్ కూండ్రపు అప్పలనాయుడు ఆధ్వర్యంలో యువకులు, పెద్దలు కలిసి గ్రామం అంతా పారిశుద్ధ్య పనులు శ్రమదానం రోడ్డు మరమ్మత్తులు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కూండ్రపు అప్పలనాయుడు మాట్లాడుతూ అయ్యన్న పాత్రుడు పుట్టినరోజు సందర్భంగా మా గ్రామంలో శ్రమదానం నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని ,అలాగే రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు గ్రామ అభివృద్ధి కోసం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కోరుప్రోలు దొరబాబు, షేక్ కుధాన్ సాహెబ్, కూండ్రపు తాతబ్బాయి,తోట జోగు బాబు, బండారు చిన సత్యనారాయణ, గ్రామ యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎందరో ఉత్తమ గురువులు.. అందరికి వందనాలు...!

## మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులు వీరే... నేడు గురుపూజోత్సవం





**కొయ్యూరు,పెన్ పవర్ సెప్టెంబర్4**

'ఎందరో ఉత్తమ గురువులు, వారందరికీ వందనాలు' అంటూ గురుపూజోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించేందుకు మండల ఉపాధ్యాయులు సమాయత్తమవుతున్నారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రంలోని గిరిజన భవన్ లో కార్యక్రమ నిర్వహణకు ఏర్పాట్లు చేసారు. మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన గడుతురు వెంకటేశ్వరరావు (ఎంపీపీ ఎస్, డి. నిమ్మలపాలెం), జల్లి లక్ష్మి ( జిపిఎస్ టి డబ్ల్యూ,అంతాడ ), పోతురాజు మురళీకృష్ణ ( ఎంపీపీ ఎస్, నూకరాయి తోట ), లోతా శ్రీరామలక్ష్మి ( జిపిఎస్,ఆర్. కంటారం ), వసపరి లీలావతి( జిపిఎస్, పి. మాకవరం ), శ్యామల శకుంతల ( ఎంపీపీ ఎస్, కంటారం), దూసరి నాగమణి( ఎంపీపీ ఎస్, చింతలపూడి ), గొల్లపల్లి రాజశేఖర్( ఎంపీపీ ఎస్, ముక్కుడుపల్లి ) లను సన్మానించేందుకు మండల ఉపాధ్యాయ దినోత్సవ కమిటీ ఏర్పాట్లు చేశారు.

# మరుగుదొడ్డి కుప్ప కూలిన.. త్రుటిలో తప్పిన ప్రమాదం...

## మరుగుదొడ్డి కూలిపోవడానికి ఎడతెరిపిలేని వర్షాలే కారణం. బాధితుడు కుడిపూడి వెంకటరమణ





**చింతపల్లి సెప్టెంబర్ 4 పెన్ పవర్**

అల్పపీడన ప్రభావంతో మన్యంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా స్థానిక పాత్రికేయుడు కుడిపూడి వెంకటరమణ కు చెందిన మరుగుదొడ్డి కుప్పకూలింది. మరుగుదొడ్డి కుప్పకూలిన సమయంలో వెంకటరమణ కుటుంబ సభ్యులు ప్రయాణంలో ఉండడంతో ప్రమాదం తప్పింది. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల కారణంగా మట్టి కోతకు గురి కావడమే మరుగుదొడ్డి కూలిపోవడానికి కారణంగా కనిపిస్తుంది. మంగళవారం చింతపల్లి వచ్చిన వెంకటరమణ కుటుంబ సభ్యులు కుప్పకూలిన మరుగుదొడ్డి ని చూసి ఖిన్నులయ్యారు. తుఫాను విపత్తు వలన కూలిన మరుగుదొడ్డి కి సంబంధించి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

# టిక్రపడలో జనం బిబిసెన్ గృహము పై పిడుగుపాటు

## త్రుటిలో తప్పిన పెను ప్రమాదం -పాక్షికంగా దెబ్బతిన్న ఇల్లు.

## బాధితులకు నష్టపరిహారం వచ్చేటట్లు కృషి చేస్తాం -జోలపుట్టు సచివాలయం సెక్రెటరీ గంగాధర్





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, సెప్టెంబర్ 04**

పిడుగుపాటుకు గురైన గృహము - త్రుటిలో తప్పిన పెను ప్రమాదం. ముంచంగిపుట్టు మండలంలో గల పనసపుట్టు పంచాయితీ టిక్రపడ గ్రామంలో బుధవారం సాయంత్రం జనం బిబిసన్ గృహముపై పిడుగు పడటంతో గృహంలో ఉన్న సామాగ్రిలన్నీ పాక్షికంగా ధ్వంసమైనట్టు జోలపుట్టు సచివాలయం సెక్రెటరీ గంగాధర్ తెలిపారు. సెక్రటరీ గంగాధర్ పాత్రికేయులతో మాట్లాడుతూ జనం బీబీసెన్ గృహముపై బుధవారం సాయంత్రం 4 గంటలకు పిడుగు పడిందని, ఆ సమయంలో గృహంలో ఉన్న ఇంటి సభ్యులు బయటకు రావడంతో పెను ప్రమాదం తప్పిందన్నారు. ఉరుములు మెరుపులతో భారీ శబ్దంతో ఇంటి గోడ బీటలు వారిందని, అద్దం, బీరువా, మంచము, కొన్ని వస్తువులు పాక్షికంగా అగ్నికి ఆహుతి అయినట్టు తెలిపారు. ఈ విషయమై మండల అభివృద్ధి అధికారి కిరణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లాడం జరిగిందని, ఎంపీడీవో స్పందిస్తూ నష్టపరిహారం వచ్చులాగున కృషి చేస్తానని తెలిపినట్టు సెక్రెటరీ పేర్కొన్నారు. ఇంటి కుటుంబం గృహంలో ముందు వరండా లో ఉండి ఉంటే పెను ప్రమాదం జరిగి ఉండేవని, వెనుకల వంట గదిలో ఉండి బయటకు రావడంతో క్షేమంగా బయటపడ్డారని తెలిపారు. ఇంటి కుటుంబంతో పాత్రికేయులు మాట్లాడినప్పుడు ఇంటి కుటుంబం వెనుక ఉన్న వంట గదిలో ఉండటం, ఇంటి వరండాలో పిడుగు పడటంతో ప్రాణాలతో బయటపడ్డామని బీబీసేన్ తెలిపారు. పిడుగుపాటు సమయంలో తన భార్య పిల్లలు గృహంలో వెనుక భాగాన ఉన్న గదిలో ఉండేరన్నారు. టీవీ, ప్రిజు, కరెంటు తీగలు మొత్తం కాలిపోయిందని, సుమారు లక్ష రూపాయల వరకు ఆస్తి నష్టం వాటిల్లినట్టు పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి నష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# దగ్గుబాటి పురందేశ్వరి చేతులు మీదుగా బి.జె.పి కండువా కప్పుకున్న

## పశ్చిమ నియోజకవర్గం సంఘ సేవకులు, ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన జిల్లా తూర్పు కాపు అధ్యక్షులు శ్రమశక్తి లేబర్ యూనియన్ అధ్యక్షులు పెద్దిరెడ్ల నానాజీ





**విశాఖ సిటి పెన్ పవర్ సెప్టెంబర్ 04**

పారిశ్రామిక ప్రాంత సంఘ సేవకులు విశాఖ జిల్లా తూర్పు కాపు అధ్యక్షులు శ్రమశక్తి లేబర్ యూనియన్ అధ్యక్షులు పెద్దిరెడ్ల నానాజీ నేతృత్వంలో ఆయనతోపాటు సుమారు పారిశ్రామిక ప్రాంతానికి చెందిన సుమారు 40 మంది బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బి.జె.పి అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి జిల్లా అధ్యక్షులు మేడపాటి రవీంద్ర జిల్లా ప్రధాన కార్యదర్శి పోలిమేర శ్రీనివాసరావు 60 వ వార్డు యువమోర్చా మహిళ నాయకురాలు కింతాడ వసుంధర సమక్షంలో విశాఖపట్నం పార్టీ కార్యా లయంలో పెద్ది రెడ్ల నానాజీ కి దగ్గుబాటి పురందేశ్వరి బి.జె.పి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. దీంతోపాటు సుమారు 40 మంది పారిశ్రామిక ప్రాంతానికి చెందిన పలువు రు బిజెపి కండువ వేసి పార్టీలోకి ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా పెద్ది రెడ్ల నానాజీ మాట్లా డుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎన్నో సంస్కరణలు చేసిందని కరోనా కష్టకాలంలో దేశ ప్రజల్ని ఎంతో ఆదుకున్న నరేంద్ర మోడీ ధన్యవా దాలు అంటూ ప్రపంచ దేశాలలో భారతదేశానికి ఒక గుర్తింపు తెచ్చిన ఘనత నరేంద్ర మోడీకే దక్కుతుందని భారతదేశ ప్రజలకు బి.జె.పి ప్రభుత్వం కల్పిస్తున్న అనేక సంక్షేమ పథకాలను ప్రజల మధ్యకు తీసుకువెళ్లి బి.జె.పి.ని పారిశ్రా మిక ప్రాంతంలో మరింత బలోపేతం చేస్తామని ఆయన అన్నారు.

# తుఫాన్ అల్పపీడనం కారణంగా మన్య ప్రాంతంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## చింతపల్లి, జి కే వీధి ఎంపీపీలు అనూష దేవి, కుమారి



**చింతపల్లి సెప్టెంబర్ 4 పెన్ పవర్**

అల్పపీడన ప్రభావంతో మన్య ప్రాంతంలో కలిగిన నష్టాన్ని అంచనా వేసి దాని కారణంగా ప్రభలే వ్యాధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని చింతపల్లి, జీకే వీధి ఎంపీపీలు కోరాబు అనూష దేవి, బోయిన కుమారి లు అన్నారు. బుధవారం వారు మాట్లాడుతూ అల్పపీడన ప్రభావంతో గడచిన పది రోజులుగా రాష్ట్రవ్యాప్తంగానే గాక ముఖ్యంగా మన్యంలో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల వలన అనేకచోట్ల రహదారులు కోతకు గురి కావడం, వర్షపు నీటితో వాగులు, వంకలు పొంగి పొర్లి ప్రజా జీవనానికి ఇబ్బందికరంగా తయారవ్వడమే గాక ఊటగెడ్డలు కలుషితమై త్రాగునీటికి ఇబ్బందులు తలెత్తడమే గాక, కలుషిత నీటి వలన వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున వైద్య శాఖ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆసుపత్రులలో వైద్యులు, వైద్య సిబ్బంది, ప్రతినిత్యం అందుబాటులో ఉండాలన్నారు. అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు సిహెచ్ డబ్ల్యు లు, ఆశాలు, అంగన్వాడీలు గ్రామాలలో పరిస్థితిని అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఎడతెరిపి లేని వర్షాలు నేపథ్యంలో మారుమూల ప్రాంతాలకు చెందిన గర్భిణీలను సమీపంలోని ఆసుపత్రులకు లేదా చింతపల్లిలో ఉన్న గర్భిణీల వసతి గృహానికి తీసుకురావాలన్నారు. గ్రామాలలో వ్యాధులు సోకిన వారిని వెంటనే గుర్తించి సిహెచ్ డబ్ల్యు లు, ఆశాలు, ఏఎన్ఎం లు ప్రాథమిక చికిత్స అందించడంతోపాటు వైద్యులకు సమాచారం అందించి ఆ గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని సూచించారు.

# కార్పొరేటర్ బొమ్మిడి రమణను కలిసిన జోన్ 8 జోనల్ మెడికల్ ఆఫీసర్





**ఎన్ఏడి, పెన్ పవర్, సెప్టెంబర్ 4**

జీవీఎంసీ 90వ వార్డు కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ మెంబర్ బొమ్మిడి రమణని జోన్ 8కి నూతనంగా నియమితులైన అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ (ఏఎంహెచ్ఓ) అప్పుల నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. బాజిజంక్షన్ వాస్తవ్యులు పురెడ్డి నుకరత్నం పెద్దకర్మ సందర్భంగా పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గణబాబుతో వార్డు కార్పొరేటర్ బొమ్మిడి రమణ వారి కుటుంబ సభ్యులను కలిసి, తమ ప్రగాఢ సానుభూతి తెలిపి వారి చిత్ర పటానికి పూలతో అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ జోన్ 8 సానిటరీ సూపర్ డెంటెంట్, ఎస్ఎస్, సానిటరీ ఇన్స్పెక్టర్ బుచ్చిబాబు, 90వ వార్డ్ అధ్యక్షులు యలమంచిలి ప్రసాద్, పశ్చిమ నియోజకవర్గ మహిళ కార్యదర్శి నరవ అనూష, తెలుగుదేశం సీనియర్ నాయకులు చుక్క సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముంచంగిపుట్టు ఎస్సై కే రవీంద్ర బదిలీ

## జీకే వీధి మండలం సీలేరులో బదిలీపై వెళ్లనున్నా ఎస్సై.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, సెప్టెంబరు 04**

ముంచంగిపుట్టు మండలంలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న కే రవీంద్రను బదిలీ చేస్తూ డీఐజీ గోపీనాథ్ జట్టి ఉత్తర్వులు జారీ చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి మండలం లోగల సీలేరు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా ఆయన బదిలీపై వెళ్ళనున్నారు. సుమారురెండు సంవత్సరాలు ముంచంగిపుట్టు ఎస్సైగా విధులు నిర్వహిస్తూ గంజాయి సాగు, గంజాయి రవాణా పై ఉక్కు పాదం మోపుతూ, మారుమూల గ్రామాల్లో మావోయిస్టు కార్యకలాపాలను అడ్డుకట్ట వేయడానికి నిరంతరం ఎనలేని కృషి చేశారు. ఈయన స్థానంలో అనకాపల్లి రూరల్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న జి.తేజేశ్వరరావును ముంచంగిపుట్టు ఎస్సైగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# డౌనూరు పాఠశాలకు"విషాహార" విద్యార్థులు...!

## జాయిన్ చేసిన సర్పంచ్ పొట్టిక భవాని దంపతులు

**కొయ్యూరు,పెన్ పవర్ సెప్టెంబర్4**

విషాహారంతో ఆసుపత్రిపాలై, చావు, బతుకుల మధ్య పోరాడి ఎట్టకేలకు సురక్షితంగా బయటపడ్డ మండలంలోని రెల్లలపాలెం గ్రామానికి చెందిన 8 మంది విద్యార్థులు బుధవారం మండలంలోని డౌనూరు ఆశ్రమపాఠశాలలో జాయిన్ అయ్యారు. అనకాపల్లి జిల్లా, కోటవురట్ల మండలం, కైలాసపట్నంలో చదువుకునే కొంతమంది విద్యార్థులు ఇటీవల జరిగిన ఫుడ్ పాయిజన్ సంఘటనతో ముగ్గురు మృతి చెందగా, మిగతావారు ఆసుపత్రి పాలైన సంఘటన తెలిసిందే. వీరిలో మండలంలోని డౌనూరు పంచాయతీ, రెల్లలపాలెం గ్రామానికి చెందిన ఎనిమిది మంది విద్యార్థులు ఉన్నారు. వీరు ఆసుపత్రిలో చికిత్స పొంది ప్రాణాలతో బయటపడ్డారు. వీరిని సర్పంచ్



పొట్టికభవాని, ఆమె భర్త పాడేరు జేసిఎస్ బూత్ ఇన్చార్జ్ పొట్టిక పోతురాజు, అలాగే అలాగే వెల్ఫేర్ అసిస్టెంట్ పనసల గోవింద్ దగ్గరుండి మరీ పాఠశాలలో జాయిన్ చేయించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ప్రభుదాసు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు విశాఖ నుంచి సహాయం

## జిల్లా నుంచి 71,500 అల్పాహార ప్యాకెట్లు, 68వేల భోజనం ప్యాకెట్లు

## లక్ష పాల ప్యాకెట్లు, 80 వేల వాటిర్ బాటిళ్లతో పాటు 48,500 రాత్రి భోజనం పార్శిళ్లు

## ట్రక్కుల ద్వారా తరలింపు ప్రక్రియను పర్యవే క్షించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్









**విశాఖ సిటి, పెన్ పవర్, సెప్టెంబర్ 04**

విజయవాడ వరద బాధితులకు విశాఖపట్టణం జిల్లా యంత్రాంగం బాసటగా నిలిచింది. వివిధ స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ శాఖల ఆధ్వర్యం లో అల్పాహారం, భోజనం, రాత్రి భోజనం, పులి హోర, పాలు, తాగునీరు, బిస్కెట్లు, రొట్టెలు, కొవ్వొత్తులు సమకూర్చి ప్రత్యేక వాహనాల ద్వారా విజయవాడ తరలించింది. పూర్తి ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పర్యవేక్షించారు. బాధితులకు అండగా నిలవాలని వివిధ సంస్థలకు, ప్రభుత్వ శాఖలకు సూచించగా చాలా మంది సానుకూలంగా స్పందించారు.మూడో తేదీన సింహాచలం దేవస్థానం వారు 10వేల పులిహోర ప్యాకెట్లను సమకూర్చారు. మధ్యాహ్న భోజనానికి లెమన్ రైస్ 10వేల ప్యాకెట్లను, రాత్రి భోజనం కోసం మరొక 9వేల ప్యాకెట్లను అందజేశారు. కనకమహాలక్ష్మి దేవస్థానం నుంచి మధ్యాహ్న భోజనం 8వేల ప్యాకెట్లను పంపించారు. అలాగే గీతం యూనివర్శిటీ నిర్వాహకులు రాత్రి భోజనం కోసం 10వేల పులిహోర ప్యాకెట్లను సిద్ధం చేసి పంపించారు. సాయిరాం పార్లర్ నిర్వాహకులు అల్పాహారం నిమిత్తం 5వేల పొంగల్ ప్యాకెట్లను సమకూర్చగా.. ఎస్.కె.ఎం. ఎల్. సప్లైస్ వారు 21,500 టమోటా బాత్ ప్యాకెట్లను అందజేశారు. అక్షయ పాత్ర నిర్వాహకులు మధ్యాహ్న భోజనం నిమిత్తం 10వేలు, రాత్రి భోజనం నిమిత్తం మరొక 10వేల పులిహోర ప్యాకెట్లను సమకూర్చారు. ఎస్.కె.ఎం.ఎల్. మధ్యాహ్న భోజనం కోసం సాంబార్ రైస్ 20 వేల ప్యాకెట్లు, పెరుగన్నం 20వేల ప్యాకెట్లు, రాత్రి భోజనం నిమిత్తం 19,500 కిచిడీ ప్యాకెట్లను అందజేశారు. నాలుగో తేదీ అవసరాలను దృష్టిలో పెట్టుకొని గీతం నిర్వాహకులు 10వేల పోహ ప్యాకెట్లను, అక్షయ పాత్ర వాళ్లు 10వేల పులిహోర ప్యాకెట్లను, సాయిరాం పార్లర్ వాళ్లు 5వేల ఉప్మా ప్యాకెట్లను, ఎస్.కె.ఎం.ఎల్. సప్లైస్, కృష్ణారెడ్డి క్యాటరింగ్ నిర్వాహకులు చెరొక 5వేల చొప్పున టమోటా బాత్ ప్యాకెట్లను అందజేశా రు. ఇదిలా ఉండగా డీఆర్డీఏ పరిధిలో 5వేల ఆహార పొట్లాలు, 1800 తాగునీటి బాటిళ్లు, 3వేల టెట్రా పాల ప్యాకెట్లు, 2000 బిస్కెట్ ప్యాకెట్లు రెండు లారీల సాయంతో విజయవాడ తరలించారు. అలాగే వివిధ సంస్థల సాయంతో నాలుగవ తేదీన జిల్లా నుంచి 20వేల తాగునీటి ప్యాకెట్లు, 80వేల వాటిర్ బాటిళ్లు, ఒక 1.3 లక్షల పాల ప్యాకెట్లు, 13వేల రొట్టెల ప్యాకెట్లు, 10వేల బిస్కెట్ ప్యాకెట్లు, 20వేల కొవ్వొత్తుల ప్యాకెట్లు, 20 వేల అగ్గిపెట్టల ప్యాకెట్లను జిల్లా యంత్రాంగం సమకూర్చి వివిధ ట్రక్కుల ద్వారా విజయవాడ తరలించింది. నాలుగో తేదీ సాయంత్రం కూడా కొన్ని సంస్థలు, అధికార యంత్రాంగం సాయంతో సమకూర్చిన పాలప్యాకెట్లను కూడా పంపించిం ది. ఈ ప్రక్రియనంతటినీ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశాల మేరకు జిల్లా రెవె న్యూ అధికారి కె. మోహన్ కుమార్ పర్యవేక్షించారు.

# కింగ్ జార్జ్ హాస్పటిల్, విక్టోరియా హాస్పిటల్


### 34 35 39 వార్డుల్లో నూతన భవనాలను అభివృద్ధి పనులకు
### పోర్ట్ చైర్మన్ డా.ఎం.అంగముత్తు కి వినతిపత్రం
### సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



**విశాఖ సిటీ, పెన్ పవర్, సెప్టెంబర్ 04**

జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ పోర్టు ఛైర్మన్ అంగమత్తు కి పలు అభివృద్ధి పనులు పూర్తి చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.ఎస్.ఎల్ కాలువను ఆధునీకరించి, కాలువకు ఇరువైపులా మొక్క లు నాటాలని కోరారు. 34, 35, 39 వార్డ్ లలో పోర్టు వారి సహకారం తో సామాజిక భవనా లను నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. కింగ్ జార్జ్ హాస్పటిల్, విక్టోరియా హాస్పిటల్ లలో నూతన భవనాలను త్వరితగతిన నిర్మాణం చేపట్టాల న్నారు . ఫిషింగ్ హార్బర్ లో వున్న ఆక్షన్ బిల్డింగ్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాల ని కోరారు. దక్షిణ నియోజకవర్గం లో మహిళల కు ఉపాధి నిమిత్తం కుట్టుమిషన్ లు పంపిణీ చేపట్టాలని, హార్బర్ లో 2 క్రేన్లు , సీ.సీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు. 35 వార్డ్ లక్ష్మీ నగర్ లో నిర్మించే ఇళ్లకు సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. నెహ్రూ బజార్, జనతా బజార్ ఆధునీకరణ లో పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా పోర్టు ఛైర్మన్ అంగమత్తు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం పాటు పడుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ ని అభినందిం చారు. దక్షిణ నియోజకవర్గం అభివృద్ధికి తమ వంతు భాగస్వామ్యం వుంటుందని హామీ ఇచ్చారు.

# నేత్రపర్వంగా సాగిన శ్రీ స్వామివారి సహస్రనామార్చన



**సింహాచలం, పెన్ పవర్, సెప్టెంబర్ 4**

శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామివారి దేవస్థానం, సింహాచలంలో శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామివారి సహస్రనామార్చన నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపం లో అధిష్టింపజేశారు. సహస్రనామార్చనలో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. తదుపరి స్వామివారి అంతరాలయ దర్శనమునకు అనుమతించారు.





# వరద బాధితులకు ఆహారం, త్రాగనీరు సహాయం

## విశాఖపట్నం జిల్లా సమాఖ్య మరియు జిల్లా గ్రామీణాభి వృద్ధి సంస్థ



**విశాఖ సిటీ, పెన్ పవర్, సెప్టెంబర్ 04**

గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ ముఖ్య కార్యదర్శి వారి ఆదేశముల మేరకు, విజయవా డ వరదల్లో చిక్కుకున్న బాదితులకు విశాఖప ట్నం జిల్లా సమాఖ్య మరియు జిల్లా గ్రామీణాభి వృద్ధి సంస్థ 5000 ఆహార పొట్లాలు, 1800 మంచినీళ్ళ బాటిల్లు, 3000 టెట్రా పాల పేకెట్లు, 2000 బిస్కట్ పాకెట్లు సిద్ధం చేసి రెండు లారీలలో బుధవారం ఉదయం విజయ వాడ మున్సిపల్ స్టేడియంలో అందించడం జరిగి నది.విశాఖపట్నం జిల్లా యంత్రాంగం ద్వారా సరఫరా అవుతున్న ఆహారం, వరద సహాయం కాకుండా జిల్లా కలెక్టరు వారి సూచన ల మేరకు విశాఖపట్నం జిల్లా సమాఖ్య మరి యు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ తరపున జిల్లా గ్రామీ ణాభివృద్ధి సంస్థ పథక సంచాలకుల వారి ఆద్వర్యంలో మంగళ వారం తెల్లవారుఝాము నుండి పెందుర్తి నందున్న మహిళా ప్రగతి కేంద్రంలో జిల్లా సమాఖ్య సభ్యులు, వి.ఓ.ఏ లు మరియు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సిబ్బం దితో విజయవాడ వరదల్లో చిక్కుకున్న ముంపు గ్రామాల బాదితులకు ఆహార (పులిహోర) పొట్లాలు తామే స్వయంగా యుద్ధ ప్రాతిపదికన తయారు చేసి, ఆహార పొట్లాలు, మంచినీళ్ళ బాటిల్లు, పాల పికెట్లు మరియు బిస్కట్ పాకెట్లు రెండు లారీలలో బుధవారం ఉదయం విజయ వాడ చేరుకునేలా పంపించినారు.

# ఏక్ పేడ్-మాకె నామ్

### మాదక ద్రవ్యాల దుర్వినియోగం, పరిశుభ్రత, ర్యాగింగ్ పై అవగాహన ఎం.పీ భరత్








**విశాఖ సిటీ, పెన్ పవర్, సెప్టెంబర్ 4**

ఏక్ పేడ్-మాకె నామ్ ప్రచారంలో భాగంగా బుధవారం ఆంధ్రా యూనివర్సిటీలో 1000 చెట్ల పెంపకం కార్యక్రమంలో పాల్గొన్న విశాఖ ఎంపీ భరత్ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, పరిశు భ్రత, ర్యాగింగ్ పై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం వేదికగా నిలిచింది. విద్యార్థులతో మాట్లాడుతూ, జీవితంలోని వివిధ కష్టాలు లేదా తోటివారి ఒత్తిడి నుండి తాత్కాలిక ఉపశమనం పొందేందుకు డ్రగ్స్‌ను ఆశ్రయించవద్దని భరత్ వారికి సలహా ఇచ్చా రు.మరియు క్యాంపస్‌లో ఉన్న సమయంలో ఆరోగ్యకరమైన దినచర్యల ను పెంపొందించుకో వాలని మరియు స్థితిస్థాప కతను పెంపొందించు కోవాలని భరత్ వారికి సూచించాను.ఆంధ్రా యూనివర్శిటీ లో విద్యా వాతావరణాన్ని పెంపొందించేందుకు కొత్త ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని, నగరంలో అక్రమ డ్రగ్స్ సరఫరాపై కఠినంగా వ్యవహరిస్తామని ఈ సందర్భంగా భరత్ తెలియజేసారు.

# భీమిలి ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన హరీందర్ ప్రసాద్, జిల్లా కలెక్టర్

## డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి





**విశాఖ సిటీ, పెన్ పవర్, సెప్టెంబర్ 4**

భీమునిపట్నం ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన హరీందర్ ప్రసాద్, జిల్లా కలెక్టర్, మరియు డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, భీమునిపట్నం పట్టణ ఆరోగ్య కేంద్రమును సందర్శించి అక్కడ అందుతున్న వైద్య ఆరోగ్య సేవలను గురించి అక్కడ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. మరియు ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులు, వ్యాది నిరోధక టీకాలు, ఫార్మసీ మరియు డ్రగ్ ఎక్స్పైర్ తేదీలు పరిశీలించి తగు సూచనలు చేశారు. కీటకజనిత వ్యాధుల నుండి జాగ్రత్త గా ఉండాలని, దోమల లార్వా పెరగకుండా, నీటి కుంటలు లేకుండా చూసుకోవాలని, మలేరియా, డెంగ్యూ వంటి వ్యాదులనుండి జాగ్రత్తగా ఉండాలని పలు సూచనలు చేశారు. అదేవిదంగా అక్కడ జరుగుతున్న అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను, ఆక్టివ్ సర్వేలేన్స్ అఫ్ మలేరియా మరియు డెంగ్యూ, అడల్ట్ బి.సి.జి.వాక్సిన్, సెషన్ ప్లానింగ్, లబ్దిదారుల జాబితా తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేసారు. అదేవిదంగా అరొగ్య సిబ్బంది అందరు ఎఫ్.ఆర్.ఎస్ హజరు వేయాలని, లీవ్ రిజిస్టరు, మూవ్మెంట్ రిజిస్టర్ మెయింటైన్ చెయ్యాలని అదేశించారు. తదుపరి ఏ.ఎన్.ఎం. స్ ఆశా కార్యకర్తల కు, వైద్యాదికారులకు సాదారణ ప్రసవాలు జరిగేలా చూడాలని, సి-సెక్షన్ ప్రసవాలు నివారించాలని ఆరోగ్య సిబ్బంది అందరు సమయపాలన పాటించాలని ముఖ్యంగా అడల్ట్ బి.సి.జి వాక్సిన్ శత శాతం సాదించాలని, ప్రజలందరకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, వర్షాకాలం కాబట్టి కీటక జనిత వ్యాధులు రాకుండా చూసుకోవాలని స్థానిక ప్రజలకు మరియు ఆరోగ్య సిబ్బందికి ఆదేశించారు. తదుపరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు ముత్యమాంబ కోలనీ పట్టణ ఆరోగ్య కేంద్రమును సందర్శించి ఇ.హెచ్.ఆర్. రికార్డులు, మాతా, శిశు ఆరోగ్య సేవలు, అడల్ట్ బి.సి.జి. వాక్సిన్ శత శాతం సాదించాలని తెలియ చేశారు. ఈ సందర్భన లో డా.బి.ఉమావతి, శశిభూషణ్, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు, మరియు నాగభూషణం,ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ సభ్యత నమోదు

## రాష్ట్ర అధ్యక్షురాలు. డాక్టర్.దగ్గుబాటి పురందే శ్వరి




**విశాఖ సిటీ, పెన్ పవర్, సెప్టెంబర్ 04**

విశాఖలో భారతీయ జనతా పార్టీ సభ్యత నమోదు కార్యక్రమంలో బుధవారం పాల్గొన్న పురందేశ్వరి.డాక్టర్ దగ్గుబాటి పురందేశ్వరి , రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు. మాట్లాడుతూ,ప్రతి ఆరేళ్లకు ఒకసారి సభ్యత నమోదు ప్రక్రియను చేస్తాం.ఇప్పుడు వరకు 38 లక్షల మంది సభ్యులు భారతీయ జనతా పార్టీలో ఉన్నారు,మూడు దశల్లో భారతీయ జనతా పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం చేస్తున్నాం.అక్టోబర్ నెల అక్కడితో సభ్యత్వ నమోదు కార్యక్రమం ముగిస్తుంది.దేశంలో అవినీతి రహిత పాలన బిజెపి మాత్రమే అందిస్తోంది. బూత్ లెవెల్ లో ఉండే కార్యక ర్తలకు సైతం న్యాయం చేస్తున్న పార్టీ భారతీయ జనతా పార్టీ.విశాఖ రైల్వే జోన్ కు గత వైసిపి ప్రభుత్వం అసలు భూమి ఇవ్వలేదు అందువల్లే రైల్వే జోన్ ఆలస్యం జరిగింది. విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు బి.జె.పి ప్రభుత్వం కట్టుబడి ఉంది. స్టీల్ ప్లాంట్ పరిక్షించబడే మార్గాలను సైతం ఎప్పటికప్పుడు వివరిస్తూనే ఉన్నాము. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్రంలోని బిజెపి పార్టీ సహకారాలు అందిస్తోంది. విజయవాడ వరద లు దురదృష్టకరం. విజయ వాడ వరదల్లో భారతీయ జనతా పార్టీ కార్యక ర్తలు, శ్రేణులు చురుగ్గా పాల్గొంటున్నారు. వరద బాధితులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తోంది.

# వరద సహాయక చర్యల్లో నిమగ్నమైన









## జీ.వీ.ఎం.సీ అధికారులు,ఉద్యోగులు

**విశాఖ సిటీ, పెన్ పవర్, సెప్టెంబర్ 4**

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వరద సహాయక చర్యల్లో పాల్గొనేందుకు జీవీఎంసీ అధికారులు, ఉద్యోగులు, పారిశుధ్య కార్మికులు మంగళవారం అర్ధరాత్రి విజయవాడకు చేరు కొని బుధవారం వరద ముంపు ప్రాంతాల్లో పాల్గొని ప్రజలకు సేవలు అందిస్తున్నారని జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ బుధవారం విజయవాడ నుండి ఒక ప్రకటన ద్వారా తెలిపారు.విజయవాడ 64 వార్డులో "నున్న" ప్రాంతం వద్ద గల కండ్రేగ ప్రదేశాలలో వరదల్లో చిక్కుకున్న ప్రజలకు ఆహార ప్యాకెట్లు, వాటర్ బాటిల్స్ జీవీఎంసీ ఉద్యోగులతో పంపిణీ చేసే కార్యక్రమాన్ని జీవీఎంసీ కమిషనర్ గా తాను స్వయంగా నిర్వహిస్తు పర్యవేక్షణ చేస్తు న్నానని ఆయన తెలిపారు. జీ.వీ.ఎం.సీ అధికారులు,ఉద్యోగులు, పారిశుధ్య కార్మికులు విజయవాడలో గల 20వ వార్డు నుండి 64వ వార్డు వరకు పలుచోట్ల ప్రజలకు అందించే సహాయక చర్యలలో నిమగ్నమై ఉన్నారని, సహాయక చర్యల్లో ఇబ్బందులు కలుగకుండా ఉద్యోగులకు అధికారులకు మధ్య సమాచారం నిమిత్తం జీవీఎంసీ వైర్లెస్ వాకి టాకీ సెట్ ల ద్వారా సమాచారాన్ని అందించడంలో సుల భతరం చేయడం జరిగిందని కమిషనర్ తెలిపారు. తనతో పాటు చైల్డ్ వెల్ఫేర్ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి కూడా వరద ముంపు ప్రాంతాల్లో ఆహార పొట్లాలు పంపిణీ కార్యక్రమంలో సేవలందిస్తున్నారని కమిషనర్ తెలిపారు.

## నేషనల్ హైవే అథారిటీ అధికారులతో సమీక్ష ఎం.పీ భరత్



**విశాఖ సిటీ, పెన్ పవర్, సెప్టెంబర్ 04**

నేషనల్ హైవే అథారిటీ అధికారులతో ఎం.పీ భరత్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విశాఖపట్నం పరిధిలో జరుగుతు న్న పలు కీలక ప్రాజెక్టుల పురోగతిని సమీక్షించా రు. ముఖ్యంగా సబ్బవరం-షీలానగర్ 6-లైన్ రోడ్డు పనుల గతి, కాన్వెంట్ జంక్షన్ నుండి పోర్ట్ వరకు జరుగుతున్న హైవే పనులపై చర్చలు జరిగాయి.ఈ సందర్భంగా, ఆనందపురం పూల మార్కెట్ వద్ద ఉన్న సర్వీస్ రోడ్డు సమస్యలను ఎంపీ శ్రీభరత్ గారు ప్రస్తావించారు. ప్రజలు ఎదుర్కొంటున్న అసౌకర్యాలపై అధికారులు దృష్టిని ఆందించారు. వీలైనంత త్వరగా ఈ సమస్యలను పరిష్కరించేందుకు అధికారులను ఆదేశించారు.హైవేలకు సంబంధించి మరిన్ని ఇతర అంశాలపై కూడా చర్చ జరిగింది. భవిష్యత్తులో మరింత మెరుగైన రవాణా సదుపాయాలు అందించడంలో ప్రాజెక్టుల ప్రాధాన్యతను ఎంపీ గారు పేర్కొన్నారు. అందులో భాగంగా, విశాఖ నగరంలోని అనేక ప్రాంతాల్లో రహదారి విస్తరణల పనులు వేగవంతం చేయాల్సిన అవసరాన్ని హైలైట్ చేశారు.ఈ సమీక్షా సమావేశంలో టీడీపీ విశాఖపట్నం పార్లమెంట్ అధ్యక్షులు గండి బాబ్జి, నేషనల్ హైవే అథారిటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రభాత్ రంజన్తో పాటు, విశాఖపట్నం హైవే అధికారులు పాల్గొన్నారు.

# క్రూయిజ్ పర్యాటకానికి ప్రాధాన్యత

### ప్యాకేజీలు.. విధానాలు.. వసతులు -విదేశీ పర్యాటకులను ఆకట్టుకునేందుకు

### జిల్లాలో క్రూయిజ్ పర్యాటకానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రత్యేక చర్యలు చేపట్టాలి

### పలు పర్యాటక ప్రాంతాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్





**విశాఖ సిటీ, పెన్ పవర్, సెప్టెంబర్ 04**


పర్యాటక రంగానికి ప్రసిద్ధిగాంచిన విశాఖపట్ట ణంలో మరిన్ని వసతులు కల్పించాలని, విదేశీ పర్యాటకులను విశేషంగా ఆకట్టుకునేలా విధానాలు రూపొందించాలని, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా క్రూయిజ్ టూరిజానికి అత్యిధిక ప్రాధాన్యత ఇస్తూ మెరుగైన వసతులు కల్పించాలని, ప్రత్యేక ప్యాకేజీలు రూపొందించా లని సూచించారు. బుధవారం జిల్లాలోని వివిధ పర్యాటక ప్రాంతాలను సందర్శించిన ఆయన భవిష్యత్తులో పర్యాటక రంగంలో చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు సూచనలు చేశారు. విదేశాల్లో మాదిరిగా క్రూయిజ్ టూరిజానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని నొక్కిచెప్పారు. పర్యటనలో భాగంగా భీమిలి పరిధిలోని పలు ప్రాంతాలను ఆయన సందర్శించారు. ముందు గా భీమిలిలోని సెయింట్ పీటర్ చర్చిని, సమీపంలో ఉన్న డచ్ సెరిమెనీ సమాధులను సందర్శించి అక్కడి విశేషాలను తెలుసుకున్నా రు. ఫాగ్ స్టాఫ్ సెమెట్రీలోని కట్టడాలను, సమా ధులను, స్థూపాలను పరిశీలించిన ఆయన అక్కడి విశేషాలను ఫోనులో బంధించారు. అక్కడ నుంచి వెళ్లి భీమిలి లైట్ హౌస్ను చూసి అక్కడి పరిస్థితులను తెలుసుకున్నారు. అనంతరం అక్కడ నుంచి తొట్లకొండ చేరుకున్న ఆయన అక్కడి కట్టడాలను పరిశీలించారు. విశేషాలను తెలుసుకున్నారు. వ్యూ పాయింట్ నుంచి సాగరాన్ని వీక్షించారు. రుషికొండ బీచ్ లోని ఇప్పటి వరకు అమలు చేసిన పర్యాటక పద్ధతుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. టూరిజం బోటింగ్ కంట్రోల్ రూమ్ను సందర్శించి దాని నిర్వహణకు సంబంధించి అధికారులకు సూచనలు చేశారు. నగర పరిధిలోని అన్ని పర్యాటక ప్రాంతాల్లో వీలైనంత త్వరగా అభివృద్ధి పనులు చేపట్టాలని, కనీస వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. తొట్లకొండపై మరుగుదొడ్లు కట్టించాలని, ఇతర ప్రాంతాల్లో ఉన్న మరుగుదొడ్లను సక్రమంగా నిర్వహించాలని చెప్పారు.5 నుంచి 12 గంటల పాటు తిరిగేలా ప్యాకేజీలు,విశాఖ అందాలను వీక్షించేందుకు వచ్చిన విదేశీ పర్యాటకులకు ఇక్కడ టూరిజం ప్రాంతాలను చూపేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, వారు ఐదు నుంచి 12 గంటల పాటు సమయం వెచ్చించేలా ప్రణాళికలు రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా క్రూయిజ్ టూరిజానికి ప్రాధాన్యత ఇవ్వాలని, విదేశీ పర్యాటకులను విశేషంగా ఆకట్టుకోవా లని సూచించారు. వారు ఇక్కడ ఉండేలా.. అధిక సమయం కేటాయించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. కలెక్టర్ వెంట టూరిజం ఆర్డీ ఫణి శ్రీనివాస్, టూరిజం ఉన్నతాధికారి దాస్, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

# విశాఖ స్పెషల్ పోక్సో కోర్టు సంచలన తీర్పు

### 20 సంవత్సరాలు జైలు శిక్ష, రూ.50, 000/-

**విశాఖ సిటీ, పెన్ పవర్, ఆగస్టు 04**

13 సంవత్సరాల మైనర్ బాలికకు మాయమా టలతో లోబర్చుకొని లైంగిక దాడికి పాల్పడి, బాలిక ఆత్మహత్య కు కారణమయిన ఘటనలో విశాఖ స్పెషల్ పోక్సో కోర్టు సంచలన తీర్పు 20 సంవత్సరాలు జైలు శిక్ష, రూ.50, 000/- జరిమానా, బాధితురాలికి నిందితుడు రూ.1,50,000/-నష్ట పరిహారం, రాష్ట్ర ప్రభు త్వం రూ.3,00,000/- నష్ట పరిహారం ఇవ్వాలని తీర్పు వెలువరించిన న్యాయస్థానం బుధవారం విశాఖపట్నం స్పెషల్ పోక్సో కోర్టు జడ్జి ఆనంది దువ్వాడ పోలీసు స్టేషన్, క్రైమ్ నెంబర్. 491/ 2021 యు /స్ 376 ఐ.పీ.సీ సెక్షన్. 6 ఆర్ /డబ్ల్యూ 5(1), 12ఆర్ /డబ్ల్యూ 11 (%రిరిరి%) ఆఫ్ పోస్కో ఆక్ట్ నందు విచారణ ముగిసిన తర్వాత ముద్దాయి దిగుమార్తి నరేష్ కు 20 సంవత్సరా లు జైలు శిక్ష, రూ.50,000/- జరిమానా,బాధితు రాలికి నిందితుడు రూ.1,50,00 0/-నష్ట పరిహారం, రాష్ట్ర ప్రభుత్వం రూ.3,00,0 00/- నష్ట పరిహారం ఇవ్వాలని తీర్పు వెలువరిం చిన న్యాయ స్థానం ఫిర్యాదుదారుడు అగనం పూడి వద్ద 04 సంవత్సరాలుగా ఒక అపార్ట్మెంట్ లో నివాసం ఉంటున్నాడు, అతనికి ఇద్దరు పిల్లలు, పెద్ద కుమార్తె (13 సంవత్సరాలు) గవర్నమెంటు స్కూల్ లో ఏడవ తరగతి చదవుతుంది, వారికి ఎదురుగా ఉండే వేరొక అపార్ట్మెంట్ లో కార్పెంటర్ పని చేసుకొనే %ఈ%. నరేష్ అనే వ్యక్తి సదరు బాలిక కు ప్రేమ పేరుతో మాయమాటలు చెప్పి తేదీ అక్టోబర్ 6 2021, న తన అర్ధరాత్రి సమయంలో తన ఇంటికి రమ్మని చెప్పడంతో ఆమె వెళ్ళింది, కొంత




సేపటికి బాలిక తండ్రి లేచి చూడగా తన కూతురు లేకపోవడం గమనించి, చుట్టుప్రక్కల ఆమె ఆచూకీ కోసం వెతుకుతున్న సమయంలో, సదరు ముద్దాయి నరేష్ గమ నించి బాలిక ను ఇంటికి వెళ్ళిపోమని చెప్పగా, ఆమె బయంతో అపార్ట్మెంట్ పై నుంచి దూకి ఆత్మహత్య కు పాల్పడింది, ఎదురు అపార్ట్మెం ట్ నుంచి పెద్దగా శబ్ధం రావడంతో వెళ్లి చూడగా సదరు బాలిక అప్పటికే అపార్ట్మెంట్ పై నుంచి దూకి పడినట్లు గమనించి, వెంటనే అంబులెన్స్ లో హాస్పిటల్ కు తరలిస్తుండగా ఆమె మరణిం చినట్లు గుర్తించి, దువ్వాడ పోలీసులు కేసు నమోదు చేశారు, విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో ముద్దాయికి 20 సంవత్సరా లు జైలు శిక్షతో పాటు రూ.50,000/- జరిమానా, ముద్దాయి మరియు ప్రభుత్వము నుండి మొత్తము రూ.4,50,000/- లను బాలిక తల్లితండ్రులు కు చెల్లించే విధంగా సంచలన తీర్పు వెలువరించిన గౌరవ పోక్సో కోర్టు వారు, విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో కోర్టు వారు పై సంచలన తీర్పు విధించడం జరిగినది. పై కేసు, నందు కన్విక్షన్ పడుటలో ప్రతిభ కనబరిచిన స్పెషల్ పోక్సో పీ.పీ కరణం కృష్ణ గారిని, కేసు ట్రయిల్ జరగడం లో పురోగతి చూపించిన కేసు ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ఏ.సి.పి స్.శిరీష ని, ఇతర సిబ్బందిని నగర పోలీసు కమిషనర్ డా.ఏ.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్., కోర్టు ట్రైల్స్ నందు విశేష సేవలు అందించినం దుకు గాను అభినందించారు.డి.జి.పి అదేశాల ను అనుసరించి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొ న్న ప్రయారిటీ కేసుల నందు కోర్టులో ట్రయిల్ కు వచ్చి కన్విక్షన్ పడేంత వరకూ ఉన్నతాధికా రులు ప్రతీ కేసును కన్విక్షన్ పడే వరకూ పూర్తి మోనటరింగ్ చేయాలని, ప్రతీ ఉన్నతాధికారి 5 కేసులు మోన టరింగ్ చేసే విధముగా అదేశాలు ఇచ్చామ నీ ,కేసుల విషయంలో క్రమం తప్పకుం డా స్టేషన్ ఇన్స్పెక్టర్ల తో మాట్లాడుతూ ఉండాల ని, ఎక్కువ కేసులు గల రౌడీ షీటర్స్, సస్పెక్ట్ షీటర్స్ పై నిరంతరం దృష్టి పెట్టాలని తెలిపారు, ప్రతీ నెలా కన్విక్షన్ పడుతున్న కేసుల సంఖ్య మునుపటి నెలతో పోల్చిన ప్పుడు పెరుగుదల కనిపించాలని తెలిపారు.

## ప్రత్యేక అధికారుల సమక్షంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష







**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, సెప్టెంబర్ 4**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండల ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి,డిఎల్ పిఓ ఆధ్వర్యంలో మండలంలోని ఉన్న వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం జరిగిందని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలంలో వివిధ శాఖల ద్వారా నిర్వహిస్తున్న వివిధ పనుల నిమిత్తం అన్ని శాఖల అధికారులతో సమీక్షించటం జరిగిందని తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులు, గృహ నిర్మాణాలు,పీఎం జన్ జాన్, ఇలా వివిధ శాఖల పనులపై సమీక్షించటం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్, ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ ఏఈలు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, అన్ని పంచాయతీల సెక్రటరీలు, గృహ నిర్మాణ శాఖ సిబ్బంది, డిప్యూటీ తాసిల్దార్, ఐసిడిఎస్ సిడిపిఓ తదితర వివిధ శాఖల అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నట్లు వివరించారు.

## వరద బాధితులకు ఆదర్శ చిరు సహాయం

### ఆహార పొట్లాలు సరఫరా





**గంగవరం/ గోకవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 4:**

విజయవాడ వరద బాధితుల సహాయార్థం గోకవరం మండలం కొత్తపల్లి ఆదర్శ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ చైర్మన్ కనకరాజు ఆధ్వర్యంలో సుమారు 500 ఆహారం పొట్లాలను రెవెన్యూ సిబ్బందికి అప్పగించారు. వరద బాధితులను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని చైర్మన్ కనకరాజు కార్యదర్శి నాగమణి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ త్రినాధ రావు ,వైస్ ప్రిన్సిపాల్ సుజని, కళాశాల కోఆర్డినేటర్ శ్రీనివాస్ ,డైరెక్టర్లు హారిక ,సంతోష్ , ప్రవళిక ,సంతోష్ ఆదర్శ హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం





**సింహాచలం, పెన్ పవర్, సెప్టెంబర్ 4**

దేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండ పంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామాలతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

## గిరిజన రోగుల పట్ల డాక్టర్ పసుపులేటి లక్ష్మణరావు చూపిస్తున్న చొరవ అభినందనీయం





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, సెప్టెంబర్ 4**

విశాఖపట్నం కింగ్ జార్జ్ ఆసుపత్రిలో వైద్య చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చేరిన గిరిజనుల పట్ల ఆంధ్ర మెడికల్ కాలేజ్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పసుపులేటి లక్ష్మణరావు చూపిస్తున్న చొరవ అభినందనీయం. డాక్టర్ పసుపులేటి లక్ష్మణరావు అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం గూడెం కాలనీకి చెందిన వాస్తవ్యుడు కావడంతో ఆయన గిరిజనుల పట్ల ఎంతో ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. గిరిజన ప్రాంతం నుండి ఎవరైనా గిరిజనులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు అని ఆయనకు తెలిసిన వెంటనే ఆయన నేరుగా చికిత్స పొందుతున్న వ్యక్తులను పరామర్శించి ధైర్యం చెబుతున్నారు. అందుతున్న వైద్య సేవలను గురించి ఆరా తీస్తున్నారు.అవసరం అనుకుంటే ఎస్ టి సెల్ కు సమాచారం అందించి రోగులకు సక్రమంగా వైద్యం అందేలా కృషి చేస్తున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం వంచుల గ్రామానికి చెందిన రెవెన్యూ ఉద్యోగి సేవ బాబురావుకు కింగ్ జార్జ్ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారని తెలుసుకున్న ఆయన ఆగస్టు 31వ తేదీన ఆయనను పరామర్శించి, వారికి అందిస్తున్నటువంటి వైద్య సేవలను గురించి ఆరా తీశారు.బుధవారం కింగ్ జార్జ్ ఆసుపత్రిలో రాజేంద్రప్రసాద్ వార్డులో చికిత్స పొందుతున్న బాబురావును మరల పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పసుపులేటి లక్ష్మణరావు ప్రత్యేక చొరవ చూపించటంతో బాబురావు కుటుంబ సభ్యులు ఆయనను అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు జోరంగి సురేష్,సేవ బాబురావు యొక్క కుటుంబ సభ్యులు లొంజా గణపతి తదితరులు ఉన్నారు.

## 2వ నృసింహ రూపం – 1వ స్తంభము

**శాంత నృసింహ స్వామి**

**సింహాచలం, పెన్ పవర్, సెప్టెంబర్ 4**







సింహాచల క్షేత్రంలో బేడా మండప స్తంభాల మీద ఉన్న నృసింహ రూపాలలో ఇది ఒకటి. స్వామి పద్మాసన ముద్రలో చతుర్భుజాలతో శాంతమూర్తిగా దర్శనం ఇస్తున్నారు. పై కుడి చేతిలో శంఖం, ఎడమచేతిలో చక్రము, కింది కుడి చేయి అభయ ముద్రలోనూ ఉన్నది. ఇరుపక్కలా పరిచారికలు ఉన్నారు. పీఠం కింద వీరలక్ష్మిని మరియు గరుడుని చూడవచ్చును. పూరి క్షేత్రంలో అధిష్టాన నరసింహ స్వామి దేవాలయం ఉంది. దానిలో రెండు విగ్రహాలు ముందు వెనుకగా ఉంటాయి. వెనుక విగ్రహాన్ని ఉగ్ర మరియు ముందు విగ్రహాన్ని శాంత నృసింహ మూర్తిగా పిలుస్తారు. ప్రశాంతతకు, హుందాతనానికీ ప్రతీకగా ఈరూపం ఉంటుంది. ఎవరైనా శాంత నృసింహ దర్శనము చేసుకుంటే వారి చికాకులు, ఆందోళనలు, కోపము తొలిగి సాంత్వన చెందుతారు అని జనవాక్కు కాలాపహడ్ పూరి క్షేత్రం మీద దండెత్తి దేవాలయాలు నాశనం చేస్తూ, ఈ శాంత నృసింహ స్వామిని చూసిన తరువాత ఆగిపోయాడు అని చారిత్రక కథనం.

**3 వ నృసింహ రూపం – 2 వ స్తంభము..**

**కుంద పాద నృసింహుడు**

సింహాచల క్షేత్రంలో బేడ మండపము స్తంభాల మీద ఉన్న వివిధ నారసింహ రూపాలలో ఇది ఒకటి. ఒక కాలు ముడుచుకుని, ఒక కాలు వేలాడదీసి సుఖాసీనుడై కూర్చున్న మూర్తి ఇది. స్వామి చుట్టూ ప్రభావి ఉంది. స్వామి పద్మ పీఠం మీద ఉన్నారు. స్వామి చతుర్భుజాలు కలిగి ఉన్నారు. ముందువైపు కుడిచెయ్యి అభయ ముద్రతో, ఎడమ చేయి మడిచిన ఎడమ కాలు మీద పెట్టి ఉంచారు. నిరంతర యోగ స్థితిలో ఉన్నట్టు స్వామి వెనుక చేతులలో యోగ దండము, కమండలము ఉన్నాయి. స్వామి అర్ధ నిమీలిత నేత్రుడై శాంత ప్రసన్న స్వరూపంలో ఉన్నారు. శ్రీ నృసింహ స్తవరాజం ఈ మూర్తిని వర్ణన చేసింది. కుందపాద నృసింహాయ నారసింహాయ నమస్తే భూతరూపిణే దైత్యనాశ నిఘోరాయ స్తంభమధ్య స్థితాయచ?.

## జోన్ 8 జోనల్ కమిషనర్ హైమావతి ఆదేశాలతో..

# టౌన్ ప్లానింగ్ ఏసిపి, టిపిఓ ఆధ్వర్యంలో..

**ముంపుకు గురవుతున్న గెడ్డకు శాశ్వత పరిష్కారానికి ప్రణాళిక -గెడ్డ పరిస్థితిని ఆర్డీవోకి వివరించిన టౌన్ ప్లానింగ్ టిపిఓ తేజ**

**గత వారం రోజులుగా ప్రోక్లైన్తో గెడ్డ నీరు మళ్లింపు -ఆర్డీవోతో పాటు రెవెన్యూ, జీవీఎంసీ, ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణ**









**గోపాల్ పట్నం, పెన్ పవర్, సెప్టెంబర్ 4**

జీవీఎంసీ 89వ వార్డు, కొత్తపాలెం నుంచి నరవ కి వెళ్లే మార్గంలో చినుకు పడితే భారీ వరద నీరు చేరి, పాదచారులకు, వాహనదారులకు పలు ఇబ్బందులు గురి చేసే కల్వర్టు సమస్యను ఎట్టకేలకు శాశ్వత పరిష్కారానికి జోన్ 8 జోనల్ కమిషనర్ హైమావతి ఆదేశాలతో టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ సిటీప్లానర్ రఘునాథ్, టిపిఓ తేజ ఆధ్వర్యంలో స్థానిక సచివాలయం ప్లానింగ్ సెక్రటరీల సహకారంతో రోడ్డుపై నుంచి ప్రవహించే వరద నీరును మోటార్లతో తోడించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తాత్కాలికంగా పరిష్కారం చేశారు. ఎగువ ప్రాంతాలైన సింహాచలం, గోసాల, వేపగుంట, నాయుడుతోట, విరాట్ నగర్, ప్రహ్లాదపురం వెంకటాపురం, గోపాలపట్నం, కొత్తపాలెం, సంతోష్ నగర్ ఏరియాల్లో సుమారు 5వేలు ఎకరాల్లో నిత్యం ఇళ్లల్లో వాడే వాడకం నీరుతో పాటు భారీ వర్షాలు కురిసినప్పుడు వచ్చే వరదనీరు దిగు ప్రాంతమైన ఈ కల్వర్టు ద్వారా మేగాద్రిగడ్డ రిజర్వాయర్ కాలువకు అనుసంధానం కావడంతో నిర్మాణదారులు ఇష్టారాజ్యంగా కల్వర్టు ద్వారా వెళ్లే నీటిని మళ్లించి, గెడ్డలను పోర్చడంతో సమస్య తీవ్రత పెరిగిందని స్థానికులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ముందుగా సమస్య గుర్తించిన టౌన్ ప్లానింగ్ ఏసిపి, టిపిఓ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రొక్లైన్లతో ఎగువ నుంచి ప్రధాన కల్వర్టుకు అనుసంధానమైన చిన్న కల్వర్టుల ద్వారా నీటిని మళ్లించడంతో కొంత వరద నీరును తగ్గించడంలో అధికారులు సఫలమయ్యారు. వరద నీరు శాశ్వతమైన పరిష్కారానికి ఆర్డిఓ హుస్సేన్, జీవీఎంసీ ఇంజనీరింగ్ విభాగం మరియు రెవెన్యూ అధికారులతో జోనల్ కమిషనర్ హైమావతి, ఏసిపి రఘునాథ్, టిపిఓ తేజ వరద నీరు ముప్పు గురించి ఆర్డీవోకి వివరించడంతో శాశ్వతమైన పరిష్కారానికి ప్రణాళిక రచించారు. అందుకు అనుగుణంగా ఎగునున్న కలవర్టను మరియు మేఘాద్రి గెడ్డ కాలువకు అనుసంధానమైన గెడ్డలను సందర్శించి, పరిశీలించారు. నీరు పోవడానికి శాశ్వతమైన పరిష్కారానికి ప్రణాళికను సిద్ధం చేశారు. వీటిని త్వరలో అమలుపరిచి వరదనీరు ముప్పు నుంచి చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నరవకెళ్ళే రహదారిని శాశ్వతంగా పరిష్కరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ రెవెన్యూ ఇంజనీర్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

## ఆహారం వికటించి అనారోగ్య పాలైన పిల్లల కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన పరిహారం తక్షణమే చెల్లించాలి

**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించిన పరిహారాలను జిల్లా కలెక్టర్ ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు**

**అల్లూరి జిల్లా కలెక్టర్ సమక్షంలో పరిహారం ప్రకటించి ఇవ్వకపోవడం బాధిత కుటుంబాలను మోసం చేయడమే**

**గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పాంగి ధనుంజయ్...**




**చింతపల్లి సెప్టెంబర్ 3 పెన్ పవర్**

కోటవురట్ల కైలాసపట్నం మిషనరీ హాస్టల్లో ఆహారం వికటించి ఆసుపత్రి పాలైన విద్యార్థుల కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన పరిహారం తక్షణమే చెల్లించాలని గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పాంగి ధనుంజయ్ డిమాండ్ చేశారు బుధవారం చింతపల్లి తాసిల్దార్ కార్యాలయం వద్ద గిరిజన సంఘం మండల కార్యదర్శి సాగిన చిరంజీవితో కలిసి ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలతో నిరసన కార్యక్రమం చేపట్టి వినతి పత్రాన్ని అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ చింతపల్లి మండలంలోని అంజలి శనివారం, కిటుముల, అన్నవరం, పెద్దబరడా పంచాయితీల్లో నిమ్మలపాలెం, తాటి బంధ, చెక్క రాయి బంధ, పొలం బంధ, జంగం చెట్టు, మర్రిపాలెం, సిరిపురం,గ్రామాల నుండి కోటవురట్ల కైలాసపట్నం లోని ఒక క్రిస్టియన్ మిషనరీ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు గత నెల 18వ తారీఖున తిన్న ఆహారం వికటించి ముగ్గురు విద్యార్థులు అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందేనని అదే సందర్భంలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించడానికి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భరోసా ఇస్తూ మృతి చెందిన వారికే కాకుండా అనారోగ్యంతో చికిత్స పొందుతున్న విద్యార్థులందరికీ 50 వేల రూపాయలు పరిహారం ఇస్తామని తక్షణ సహాయం కింద ప్రతి పిల్లవాడు తల్లిదండ్రులకు 5000 రూపాయలు అందజేస్తామని హామీ ఇచ్చి నేటికీ అమలు చేయకపోవడం గిరిజన బాధితులను మోసం చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు ఇప్పటివరకు కొంతమంది పిల్లలకి మాత్రమే ప్రకటించిన పరిహారాలు ఇచ్చి మిగతా వారికి ఇవ్వకుండా చేతులు దులుపుకోవడం ఆవేదన వ్యక్తం చేశారు ఘటన అనంతరం నూరి జిల్లా కలెక్టర్ బాధితుల వద్ద వెళ్లారని అయినా నేటికీ హామీ ఇచ్చిన పరిహారాన్ని అందజేయడంలో జిల్లా కలెక్టర్ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు అందుకోసం తక్షణమే బాధిత పిల్లలకు కుటుంబానికి పరిహారాలు అందించి ఆదుకోవాలని అన్నారు చింతపల్లి మండలమే కాకుండా కొయ్యూరు జిమాడుగుల మండలాల విద్యార్థులు కూడా ఉన్నారని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు చేయటానికి అల్లూరి జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించాలని లేనిపక్షంలో జిల్లా కలెక్టరేట్లో గిరిజన సంఘం ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలతో కలిసి నిరసన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాధిత తల్లితండ్రులు పాంగి రాంబాబు, సేందేరి రాంబాబు, పాంగీ అప్పారావు, తాంబేలి అప్పారావు, సేందేరి నాగరాజు,సేందేరి దేవి, తాంబేలి మార్త, తదితర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.


## శాంతియుతంగా గణేష్ ఉత్సవాల నిర్వహణకు.. కమిటీ సభ్యులు సహకరించాలి జిల్లా ఎస్పీ దీపిక



**అనకాపల్లి, పెన్ పవర్, సెప్టెంబర్ 4**

గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహణకు కమిటీ సభ్యులు సహకరించాలని అనకాపల్లి జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఐపిఎస్ సెప్టెంబర్ 4న ఒక ప్రకటనలో కోరారు. గణేష్ మండపాలు, పందిళ్ళ ఏర్పాటుకు తప్పనిసరిగా సంబంధిత ఎస్.హెచ్.ఒ లు అనుమతులు మంజూరు చేస్తారని, గణేష్ ఉత్సవాల నిర్వహణలో అల్లర్లు, ఘర్షణలకు తావులేకుండా కమిటీ సభ్యులు బాధ్యత వహించాలన్ని, సాంస్కృతిక కార్యక్రమాల పేరిట అశ్లీల నృత్యాలు, రికార్డింగు డాన్సులు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, ఉత్సవాల పేరుతో బలవంతంగా చందా వసూళ్ళుకు పాల్పడితే క్రిమినల్ కేసులు పెడతామని తప్పవన్న జిల్లా ఎస్పీ హెచ్చరించారు. వినాయక ఉత్సవాలను శాంతియుతంగా ఎటువంటి అల్లర్లు, ఘర్షణలకు తావులేకుండా నిర్వహించు కోవడానికి పోలీసుశాఖ కు ప్రజలందరూ సహకరించాలన్నారు. వినాయక ఉత్సవాలు నిర్వహించబోయే వారు ముందుగా కమిటీ గా ఏర్పడి, అనుమతులు పొందాలన్నారు. ఉత్సవాల నిర్వహణలో ప్రతీ ఒక్కరూ మత సామరస్యాన్ని పాటించాలని, ఇతర మతాల వారికి ఎటువంటి ఇబ్బందులు గురి చేయకుండా కమిటీ సభ్యులు బాధ్యత వహించాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో అశ్లీల నృత్యాలు, రికార్డింగు డాన్సులు నిర్వహించ రాదన్నారు. ఉత్సవాలను బహిరంగ ప్రదేశాల్లో నిర్వహించి నట్లయితే సంబంధిత పంచాయతీ లేదా మున్సిపల్ అధికారుల నుండి అనుమతులు పొందాలని, అదే విధంగా ప్రైవేటు స్థలాల్లో నిర్వహిస్తే సంబంధిత స్థల యజమానుల నుండి ముందుగా అనుమతులు పొందాలన్నారు. ఉత్సవాలు నిర్వహించే ప్రాంతంలో వాహనాల రాకపోకలకు ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ఉత్సవాల్లో వినియోగించే మైకులు, సౌండు బాక్సు లతో ప్రజలకు ఇబ్బందులు గురి చేయకూడదని, నిర్దేశించిన సమయం, నిర్దేశించిన సౌండు ను మాత్రమే వినియోగించాలని, అందుకు సంబంధిత అధికారుల నుండి తప్పనిసరిగా అనుమతులు పొందాలన్నారు. ఉత్సవాలు నిర్వహించే ప్రాంతంలో కమిటీ సభ్యులు 24/7 లో అందుబాటులో ఉండాలని, సీసీటీవీ కెమెరా లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. మండపాల్లో రాత్రి సమయాల్లో దీపారాధన వలన ఎటువంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా అన్ని ముందస్తు భద్రత చర్యలు చేపట్టాలన్నారు. నిమజ్జనం నిర్వహించే సమయంలో ప్రమాదకరమైన రంగులు జల్లు కోవడం, బాణసంచా కాల్చడం నిషిద్ధమని, ఎటువంటి బాణాసంచా ను వినియోగించకుండా చర్యలు చేపట్టాలని కమిటీ సభ్యులకు జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేసారు. బలవంతంగా వసూళ్ళు కు పాల్పడితే, వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

## నౌపడ పిహెచ్సి లో ఎఫ్ ఎన్ ఓ లే డాక్టర్లు, ల్యాబ్ టెక్నీషియన్‌లు



**సంతబొమ్మాళి, పెన్ పవర్, సెప్టెంబర్ 4**

నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎఫ్ఎన్ఓ ( ఫిమేల్ నర్సింగ్ ఆర్డర్లీ ) డాక్టర్లు గా మారి రోగులకు చికిత్స అందిస్తున్నారు, ల్యాబ్ టెక్నీషియన్ గా మారి రక్త పరీక్షలు చేస్తున్నారు. ఈ పీహెచ్సీలో ఎఫ్ఎన్ఓ, ఓపిలు చూస్తారు. ఇంజక్షన్లు ఇస్తుంటారు. దీంతో వచ్చిన రోగులకు వైద్యాధికారులు ఎవరు అర్థం కాక కొన్ని సందర్భాల్లో అనుమానాలు వ్యక్తం చేస్తుంటారు. నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోవైద్యులు కాకుండా ఇతర సిబ్బంది ఓపీలు చూస్తుంటారని, వైద్యాధికారులు మాత్రం చూడటం లేదని విమర్శలు వస్తున్నాయి. దీనిపై గతంలో డిఎం అండ్ హెచ్ ఓ కు స్థానికులు రోగులు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. బుధవారం లాబ్ టెక్నీషియన్ సెలవులు ఉన్నప్పటికీ కొంతమందికి ఎఫ్ఎన్ఓ లాబ్ టెక్నీషియన్ గా మారి రక్త పరీక్షలు చేయడంతో అనుమానం వచ్చిన కొంతమంది కెమెరాలో బంధించారు. టెక్నీషియన్ గత కొద్దిరోజులుగా సెలవులో ఉండడంతో ఎఫ్ ఎన్ ఓ రక్త పరీక్షలు చేస్తున్నట్లు తెలుస్తోంది.నౌపడ పరిసర ప్రాంత ప్రజలకు ఈ ఆరోగ్య కేంద్రమే దిక్కు. అనారోగ్యంతో ఆసుపత్రికి వస్తున్న రోగులు పట్ల అక్కడి డాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించి అర్హత లేని వారితో వైద్యం ఇప్పిస్తున్నారని బహిరంగ విమర్శలు ఉన్నాయి. ఈ ఆరోగ్య కేంద్రంలో అర్హత లేని వారే రోగులకు ఇంజక్షన్ చేయడం , గ్లూకోజ్ ఎక్కించడం , డ్రెస్సింగ్ లు చేయడం వంటివి చేస్తున్నారని రోగులు స్థానికులు ఆరోపిస్తున్నారు. దీనిపై డి ఎం అండ్ హెచ్ఓ కు వివరణ కోరగా ఎఫ్ఎన్ఓ ఓపి చూడకూడదని ఇంజక్షన్లు వేయరాదని అన్నారు. హిమోగ్లోబిన్ షుగర్ వంటి పరీక్షలకు ఏఎన్ఎం ఎఫ్ఎన్ఓ లకు ట్రైనింగ్ ఇచ్చారు కనుక చేయవచ్చని తెలిపారు. నౌపడ ఆరోగ్య కేంద్రంపై ఇప్పటికి ఎన్నో ఫిర్యాదులు, పత్రికలో కథనాలు వచ్చినప్పటికీ జిల్లా వైద్యాధికారి స్పందించకపోవడం, చర్యలు తీసుకోకపోవడం వైద్యులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రజలు కోరుతున్నారు.

# మహిళలు, బాలికలు భద్రత దృష్ట్యా ఉమెన్ సేఫ్టీ సెల్

## ప్రారంభించిన జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్, ఎస్పీ








**అనకాపల్లి, పెన్ పవర్, సెప్టెంబర్ 4**

మహిళలు మరియు బాలికల భద్రత దృష్ట్యా ప్రత్యేక ఉమెన్ సేఫ్టీ సెల్ ను జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ విజయ కృష్ణన్ జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కార్యాలయంలో మహిళలు, బాలికలకు భద్రతకు ప్రత్యేక సెల్ ను ఏర్పాటు చేసి, కలెక్టర్ విజయ నేడు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులతో మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో మినిస్టర్, కలెక్టర్, ఎస్పీ మరియు జాయింట్ కలెక్టర్ మహిళలగా ఉండడం ప్రత్యేకత సంతరించుకుందన్నారు. మహిళా సాధికారత సాధించేందుకు ఇటువంటి మంచి కార్యక్రమంలో భాగస్వామి అయినందుకు సెయింట్ గోబిన్ సంస్థను అభినందించారు. మహిళపై జరిగే గృహహింస, చైల్డ్ మ్యారేజ్ తదితర నేరాలను అరికట్టేందుకు మరియు ప్రజల్లో మార్పు తెచ్చేందుకు అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని జి.ఎం.ఎస్.కె లకు తెలిపారు. ఈ సందర్భంగా మహిళలపై జరిగే నేరాలకు సంబంధించి ప్రచార పోస్టర్లను జిల్లా ఎస్పీ, సెయింట్ గోబిన్ సంస్థ ప్రతినిధులు గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శిలకు అందజేశారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ స్కూల్స్, కాలేజ్ లు మరియు మహిళలు పనిచేసే ప్రదేశాల్లో మహిళా చట్టాలైన పోక్సో యాక్ట్, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ర్యాగింగ్, మరియు ఈవ్ టీజింగ్, గృహహింస మరియు సైబర్ క్రైమ్స్ తదితర చట్టాలపై ప్రచార వాహనం ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళలకు కౌన్సిలింగ్ నిర్వహించడం, బాధిత మహిళలకు ధైర్యాన్నిచ్చి మార్గదర్శకత్వం అందించడం జరుగుతుందన్నారు. మహిళల భద్రత సమస్యలపై ఇతర శాఖల సమన్వయంతో పనిచేయడం జరుగుతుందన్నారు. అలాగే జిల్లాలో సున్నితమైన ప్రాంతాల్లో మహిళలు, బాలికలు వేధింపులకు, హింసకు గురి అయ్యే ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అత్యవసర సమయాల్లో మహిళలకు, విద్యార్థినిలకు హింస మరియు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ లకు గురయ్యే వారికి మహిళా పోలీసులు బాసటగా నిలిచి తక్షణ సహాయం అందించడం జరుగుతుందన్నారు. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని, తరచూ ఇటువంటి ఘటనలు జరిగే ప్రదేశాలు, వ్యక్తులను గుర్తించి నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. మహిళా పోలీసులకు సంబంధిత నిపుణులతో శిక్షణ ఇచ్చి మహిళలకు భరోసా కల్పించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఇటువంటి మంచి కార్యక్రమానికి సెయింట్ గోబిన్ సంస్థ కంప్యూటర్లు, ప్రింటర్లు తదితర సామాగ్రి కి సి.ఎస్.ఆర్ నిధుల ద్వారా సహకారం అందించి, తద్వారా మహిళలు మరియు బాలికల రక్షణకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలియజేశారు. ఈ సందర్భంగా సెయింట్ గోబిన్ సంస్థ అచ్యుతాపురం, ప్లాంట్ హెడ్ సర్వన్ కుమార్, ప్లాంట్ హెచ్.ఆర్ మేనేజర్ శివప్రసాద్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.దేవప్రసాద్, ఇన్స్పెక్టర్లు చంద్రశేఖర్, కె.లక్ష్మణమూర్తి, ఎస్.లక్ష్మణమూర్తి, వినోద్ బాబు, ఎస్సైలు రఘువర్మ, యమున మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పొదిలి నగర పంచాయతీ కమిషనర్‌గా శ్రీనివాసులు

**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 4**



పొదిలి నగర పంచాయతీ కమిషనర్ గా పి శ్రీనివాసులు నియమితులయ్యారు ఈ మేరకు ఆయన బుధవారం నాడు తన ఉద్యోగ బాధ్యతలను చేపట్టారు ఈ సందర్భంగా కమిషనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ పొదిలి నగర పంచాయతీ పరిధిలో పారిశుద్ధం పట్ల ప్రత్యేక దృష్టి సారిస్తామని, అలాగే ప్రజలకు నీటి సరఫరా విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని చెప్పారు.

## పొదిలి కమిషనర్‌కు సిబ్బంది సత్కారం



**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 4**

పొదిలి నగర పంచాయతీ నూతన కమిషనర్ గా బుధవారం నాడు ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులును సిబ్బంది శాలువా, పూలదండతో సత్క రించి, తమ శుభాకాంక్షలు తెలియజేశారు కమిషనర్ శ్రీనివాసులు సత్కరించిన వారిలో శానిటరీ ఇన్స్పెక్టర్ మారుతి రావు, అసిస్టెంట్ ఇంజనీర్ భూపాల్ రెడ్డి, సురేంద్ర, శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలుగా సుజాత

**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 4**



ఉత్తమ ఉపాధ్యాయురాలుగా కందుల సుజాత ఎంపికయ్యారు ఆమె పొదిలి బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ప్రాజెక్ట్ ప్రదర్శనల ద్వారా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికయ్యారు సుజాత మండలంలోని కుంచేపల్లి, తుమ్మగుంట పాఠశాల లో కూడా ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వర్తించారు ప్రస్తుతం ఆమె కొనకనమిట్ల మండలంలోని సిద్దవరం గ్రామంలోని గల ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్నారు గత రెండు సంవత్సరాల కాలంలో సుజాత మార్కాపురం రేడియో స్టేషన్ లో ప్రోగ్రాం కూడా ఇవ్వడం జరిగింది. ఒంగోలులో జరగనున్న గురు పూజోత్సవ సభలో సుజాత ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు అందుకోనున్నారు ఉత్తమ అవార్డు అందుకోబోతున్న సుజాతను ఉపాధ్యాయులు, గ్రామస్తులు, శ్రేయోభిలాషులు ప్రత్యేకంగా అభినందించారు.

## చిన్నారుల ఆరోగ్యమే ధ్యేయం -సూపర్వైజర్ సుజాత

**పుల్లల చెరువు పెన్ పవర్ సెప్టెంబర్ 4**



పుల్లల చెరువు మండలం కొమరోలు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ సుజాత మాట్లాడుతూ రాబోయే తరాలు ఆరోగ్యంగా జీవించాలంటే పౌష్టికాహారం తప్పనిసరి. ఈ విషయం అందరికీ తెలియజేయడానికి ప్రతి ఏటా సెప్టెంబర్ నెలలో పోషక ఆహార వారోత్సవాలు నిర్వహిస్తున్నారనీ ఆమె అన్నారు. పిల్లలలో పోషకాహార సమస్యలపై, దీర్ఘకాలిక వ్యాధులపై అవగాహన అవగాహన కలిగి ఉండాలి. పిల్లలకు 7 నెలల నుంచి జావలు, కూరగాయాలు, పండ్ల గుజ్జుగా చేసిన ఆహార పదార్థాలను రోజుకు రెండుసార్లు శిశువుకు 250 మిల్లీ లీటర్ల చొప్పున అందజేయాలని, అదేవిధంగా 11 నెలల లోపు చిన్నారులకు ఆహారం గుజ్జుగా చేసి రోజుకు మూడు దఫాలుగా 250 మిల్లీలీటర్ల చొప్పున అందించాలని సూపర్ వైజర్ అన్నారు. శరీరం పెరుగుదలకు, గుండె పని, శరీర ఉష్ణోగ్రత మొదలైనవాటికి తగినట్లు ఆహారం అందిస్తూ ఉండాలని విటమిన్ ఎ లోపం వలన రేచీకటి, కార్నియల్ క్యూరోసిస్ వ్యాధుల నివారణకు పాలు, పాలపదార్థాలు, ఆకు కూరలు, పసుపు పచ్చ కూరగాయలు, క్యారెట్, గుమ్మడి తీసుకోవాలి అని అన్నారు. ఇనుము లోపం వలన వచ్చే అనేమియా వ్యాధి నివారణకు ఎర్రటి మాంసం, గుడ్లలోని పసుపు, ధాన్యాలు, ఆకుకూరలు, శనగలు, నువ్వులు, చిక్కుళ్లు, పప్పులు, బెల్లం, డ్రై ఫ్రూట్స్, మొలకెత్తిన పప్పు ధాన్యాలు తీసుకోవాలి. అయోడిన్ లోపంతో వచ్చే గ్రంథివాపు వ్యాధి నివారణకు అయోడిన్ ఉన్న ఉప్పును మాత్రమే ప్రతి రోజు తీసుకోవాలి. ప్రస్తుత పరిస్థితుల్లో పోషకాహార సమస్యలు రాకుండా తల్లులను అప్రమత్తం చేయాలి అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు,సిహెచ్ఓ శ్రీకాంత్, ఏఎన్ఎం ముబినా, ఆశా వర్కర్లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## వినాయక మండపాలకు పోలీసు అనుమతి తప్పనిసరి

### పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు

**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 4**



వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయక విగ్రహాల ఏర్పాటు మండపాలకు తప్పనిసరిగా పోలీసుల అనుమతి పొందాలని పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ టి వెంకటేశ్వర్లు చెప్పారు వినాయక చవితి పండుగను ప్రశాంత వాతావరణంలో, ఆనందోత్సవాలతో జరుపుకోవాలని సీఐ వెంకటేశ్వర్లు కోరారు ఎటువంటి రాగద్వేషాలకు తావు లేకుండా పండుగను ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుపుకోవాలని ఆయన సూచించారు వినాయక చవితి పండుగను పునస్కరించుకొని ఎటువంటి అల్లర్లు, గొడవలకు పాల్పడి నా, అటువంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు హెచ్చరించారు.

## లో ఓల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం

**వలేటివారిపాలెం పెన్ పవర్ సెప్టెంబర్ 04**



లో ఓల్టేజ్ సమస్య లేకుండా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ లు ఏర్పాటు చేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ మధుబాబు తెలిపారు. మండలంలోని బడేవారిపాలెం, రోళ్ళపాడు, వీరన్నపాలెం, పోలినేని పాలెం, కాకుటూరు గ్రామాల్లో సమస్య ఉన్నట్లు గుర్తించి ఉన్నతాధికారులకు నివేదికలు పంపినట్లు తెలిపారు. ఉన్నతాధికారులు వర్క్ ఆర్డర్ ను రిలీజ్ చేయడంతో పైన తెలిపిన గ్రామాల్లో ట్రాన్స్ఫార్మర్ లు బిగించి లో ఓల్టేజ్ సమస్యను శాశ్వతంగా తొలగించ బడిందని చెప్పారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు . టిడి బడ్జెట్ రాగానే కందుకూర్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, వలేటివారిపాలెం ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పరిధిలోని మిగిలిన గ్రామాలకు అవసరమైన మిగతా ట్రాన్స్ఫార్మర్‌లు రెండు నెలల్లో బిగించడం జరుగుతుందని తెలిపారు.

## ముఠా కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

### సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు





**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబరు 4**

హమాలి ముఠా కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సిఐటియు కార్యాలయం నందు మార్బుల్, టైల్స్, పిఓపి, నాపరాళ్ళు ముఠా కార్మికుల సమావేశం ఏ శ్రీకాంత్, ఓ రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వివిధ పట్టణాలలో హమాలీ కార్మికులు ఇస్తారంగా ఉన్నారని ఈ కార్మికులకు అందరికీ భవన నిర్మాణ కార్మికుల తరహాలోనే హమాలీ ముఠా కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఆ సంక్షేమ బోర్డు ద్వారా కార్మికులకు గుర్తింపు కార్డులు, ప్రమాద బీమా ,పెన్షన్ ఇతర సంక్షేమ పథకాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి ఆవులయ్య మాట్లాడుతూ గిద్దలూరు పట్టణంలో దాదాపు వివిధ ముఠా పనులు చేసుకునే హమాలీ కార్మికులు 500 మంది పైగా ఉన్నారని వీరందరికీ గుర్తింపు కార్డులు కార్మిక శాఖ నుండి ఇవ్వాలని, కార్మికులు పనుల నిమిత్తం అడ్డాల మీదకు వచ్చినప్పుడు వారికి షెడ్డు లాంటివి ఏర్పాటు చేయాలని, మంచినీళ్లు మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటుకై వివిధ హమాలి పని చేసే కార్మికులందరూ ఐక్యం కావాలని అన్నారు. హమాలి కార్మికుల సమస్యలపై ఈనెల 10వ తేదీన మండల తాసిల్దార్ కార్యాల దగ్గర ధర్నా జరుగుతుందని ఈ ధర్నాలో హమాలీ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో మార్బుల్, టైల్స్, పిఓపి, నాపరాళ్ళు, ముఠా కార్మికులు ఏ రామయ్య, ఎస్ మస్తాన్, బి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## పొదిలి మునిసిపల్ కమిషనర్ ను కలసిన కాపు సంఘం నాయకులు



**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 4**

పొదిలి నగర పంచాయతీ కమిషనర్ గా బుధవారం నాడు ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులును ఆల్ ఇండియా కాపు ఫెడరేషన్ మార్కాపురం నియోజకవర్గ చైర్మన్ మలిశెట్టి ఏడుకొండలు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ఈ సందర్భంగా కమిషనర్ శ్రీనివాసులు శాలువా, పూలదండతో సత్కరించి తమ శుభాకాంక్షలు తెలియజేశారు కమిషనర్ శ్రీనివాసులను కలసిన వారిలో ఏడుకొండల తో పాటు మండల తెలుగుదేశం కాపు విభాగపు నాయకులు ముని శ్రీనివాసులు కూడా ఉన్నారు.

## వినాయకుడి విగ్రహ ఏర్పాట్లకు అనుమతులు తప్పనిసరి: గిద్దలూరు అర్బన్ సీఐ సురేష్

**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 4**

వినాయక చవితి పండుగ సందర్భంగా ఎవరైన వారి వార్డుల్లో, బజారులలో గ్రామాలలో వినాయకుడు విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలంటే పట్టణ పోలీసు వారి నుంచి ముందస్తుగా అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సిఐ సురేష్ తెలిపారు. వినాయక మండపం ఏర్పాటు కోసం ప్రజలు అగ్నిమాపక శాఖ, పురపాలక శాఖ, విద్యుత్ శాఖ పోలీసు శాఖల నుంచి నిరభ్యంతర పత్రం పొంది ప్రజలు సుఖ సంతోషాలతో వినాయక చవితి పండుగ జరుపుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా వినాయక చవితి పండగ




## వినాయక చవితిని పర్యావరణహితంగా జరుపుకోవాలి

### పట్టణ జనవిజ్ఞానవేదిక అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు

**కావలి : పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 4**



వినాయక చవితి పండుగను పర్యావరణహితంగా జరుపుకోవాలి జన విజ్ఞాన వేదిక పట్టణ అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాదీ గణపతి నవరాత్రులను అత్యంత వేడుకగా జరుపుకునే ప్రజలు వీధి వీధి కూడలులలో అతిభారీ వినాయక విగ్రహాలను పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్,ఇతర హానికర రసాయనాలు కలసిన విగ్రహాలను పోటీగా ఏర్పాటు చేసుకుని 5 నుండి 9 రోజులదాకా కమిటీలుగా ఏర్పడి కోలాహలంగా జరుపుతుంటారని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ఇతర పర్యావరణానికి కీడు కలిగించే వివిధ రసాయనాలతో తయారుచేసే విగ్రహాల నుండి మనం పీల్చే ప్రాణవాయువు,ఆక్సిజన్ ను కలుషితం చేసే ప్రమాదముందని, అలాగే విగ్రహాలను తాకినపుడు మరీముఖ్యంగా నిమజ్జనం చేసే నదులు బావులు చెరువులు చివరకు సముద్రంతో సహా విషతుల్యం అవుతుందన్నారు. భక్తి కన్న ప్రాణం మిన్న ప్రాణం మీదకు తెచ్చుకునే పద్ధతులను మానేయాలి కాబట్టి ప్రజలు తమ ఇళ్లవద్ద వీధి కూడళ్లలో వినాయక చవితి పూజకు పర్యావరణ హితం కలిగించే మట్టి వినాయక ప్రతిమలనే తెచ్చుకుని పూజలు చేసుకుని తమ ఆరోగ్యాలను సమాజం ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు.

## ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా అన్నదానం

**పొన్నూరు పెన్ పవర్ సెప్టెంబర్ 04**

ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా బుధవారం పొన్నూరు పట్టణంలో వీరాంజనేయ స్వామి ఆలయం దగ్గర భిక్షాటన చేస్తున్న వారికి అన్నదానం చెయ్యడం జరిగింది .మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ సంస్థ అధ్యక్షులు తిరుమలశెట్టి ఉమాశంకర్ మాట్లాడుతూ టీచర్స్ డే సందర్భంగా ఈ అన్నదానానికి సహకరించిన పి సుధీర్ బాబుకి ప్రత్యేక హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు చిలకపాటి సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com

# మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనూష

### మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు



**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 4**

కందుకూరు మున్సిపల్ కమిషనర్ గా కొర్రపాటి అనూష బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కొర్రపాటి అనూష ని తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, ఉపాధ్యక్షుడు వద్దేళ్ల రవిచంద్ర, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ సలాం, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు సవిడిబోయిన వెంకటకృష్ణ, మాజీ కౌన్సిలర్లు మహర్షి శ్రీను, తలమంచి బ్రహ్మయ్య, పార్టీ నాయకులు షేక్ రూబీ, షేక్ ఫిరోజ్, ముప్పవరపు వేణు, గుమ్మా శివ, కంద్రా నరసయ్య తదితరులు కమిషనర్ ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన పవని రమేష్

**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 4**



మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పలుకూరులో పనిచేస్తున్న పవని రమేష్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు.. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ కార్యాలయం నుండి ఉత్తర్వులు విడుదలయ్యాయి.. సెప్టెంబర్ ఐదు నాడు గురుపూజోత్సవం సందర్భంగా నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వీరిని సన్మానించనున్నారు.. ఈ సందర్భంగా రమేష్ ను పాఠశాల ఉపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు, కార్యాలయ సిబ్బంది,వివిధ ఉపాధ్యాయ సంఘ నాయకులు, గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు..

# కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు



**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబరు 4**

గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశముల మేరకు గిద్దలూరు నగర పంచాయతీ లో బుధవారం సాయంత్ర కమాండ్ కంట్రోల్ రూమ్ ప్రారంభించారు కమాండ్ కంట్రోల్ రూమ్ నందు పట్టణంలోని శానిటేషన్ సమస్య, నీటి సరఫరా సమస్య వీధి విద్యుత్ దీపముల సమస్యలపై కార్యాలయ పనివేళలలో ఫోన్ నెంబర్ : 9154387208 నకు ఫోన్ చెయ్యండి వెంటనే సదరు సమస్యను పరిష్కరించి మరలా తిరిగి మీకు సమస్య పరిష్కార స్వభావము తెలియజేయబడునని ఈ అవకాశమును పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకొనవలసినదిగా కమీషనర్ వెంకట దాస్ తెలియజేశారు.

# రక్తదానం మరొకరికి ప్రాణదానం

### పాఠశాల కరస్పాండెంట్ మళ్ళా వాసవీచంద్రిక

**చీరాల, సెప్టెంబర్ 04, పెన్ పవర్**

రక్తదానం మరొకరికి ప్రాణదానమని, పాఠశాల కర స్పాండెంట్ మళ్ళా వాసవీ చం ద్రిక అన్నారు. విద్యార్థి దశ నుండే పిల్లలు రక్తదానం పై,అవగాహ న కల్గి ఉండాలనే ఉద్దేశంతో, చీరాల మండలం ఈపూరు పాలెం శ్రీ విద్యా భారతి స్మార్ట్ స్కూల్ యాజమాన్యం, రక్త దాన శిబిరాన్ని పాఠశాల ఆవ రణలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎం ప్రసాద్ ప్రారంభించారు.ఈ శిబిరంలో స్కూల్ ఉపాధ్యాయులు, సిబ్బంది తోపాటు, విద్యార్థుల తల్లిదండ్రులు, అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదానం వలన కలిగే లాభాలు, రక్తదానం వల్ల మరొకరికి ప్రాణదానం చేయ వ చ్చనే అనే అంశంపై,విద్యార్థుల కు ప్రిన్సిపాల్ రామ్మోహన్ రా వు తెలియచేశారు.మగవారికి ఏమి తీసిపోమంటూ, మహిళ లు సైతం ఈ శిబిరంలో రక్తదా నం చేశారు. పాఠశాల కరస్పాం డెంట్ మళ్ళా వాసవీచంద్రిక, ప్రశంసా పత్రాలు, సుట్స్ కేర్ సంస్థ వారి 3 లక్షల రూపాయ లు విలువచేసే ప్రమాదభీమా కార్డును అందించారు.



# వరద బాధితుల సహాయ కార్యక్రమాల్లో ముమ్మరంగా పాల్గొంటున్న కోటపాటి







**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 4:**

ఇటీవల కురిసిన వర్షాలకు విజయవాడ పరిసర ప్రాంతాల్లో వరద తాకిడికి గురై ప్రజలకు తాగునీరు, ఆహారం అందక ఇబ్బంది పడుతున్న సమయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నీట మునిగిన వరద ప్రభావిత ప్రాంతాల్లో చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య యాదవ్ తో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు కలిసి బుధవారం పరిశీలించారు. సహాయక చర్యల్లో భాగంగా మైలవరం నియోజకవర్గంలోని గొల్లపూడి ,జక్కంపూడి పంచాయతీ పరిధిలోని వైయస్సార్ కాలనీలో ప్రజల అవసరాలు తీర్చేందుకు ప్రాంత కోఆర్డినేటర్ గా రెండు రోజులుగా అక్కడే ఉండి తీవ్రంగా కోటపాటి పని చేస్తున్నారు. చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య యాదవ్ తో కలిసి కోటపాటి బాధితులకు ఆహార సరఫరా పై స్థానిక నాయకులతో చర్చించి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజలకు అన్ని రకాల సౌకర్యాలు అందిస్తున్నారు. బోటు వేసుకొని ఎక్కడ అవసరాలు ఉన్న వెంటనే వారికి కావలసిన సౌకర్యాలు కల్పిస్తున్నారు. ఒక పక్క పోలీసులతో మాట్లాడుతూ సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్తూ, మరోవైపు ఆహారం, తాగునీరు అందిస్తూ మరోవైపు కావలసిన సౌకర్యాలను వస్తువులను వారికి





సకాలంలో కోటపాటి జనార్ధన్ రావు అందజేస్తున్నారు.

# గృహాలను త్వరితగతిన నిర్మించుకోవాలి






**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 4**

గృహ లబ్ధిదారులు త్వరితగతిన గృహాలను నిర్మించుకోవాలని కందుకూరు గృహ నిర్మాణ శాఖ ఇంచార్జ్ డి ఈ సిహెచ్ శ్రీనివాసరావు లబ్ధిదారులకు సూచించారు. బుధవారం కొండముదుసు పాలెం గ్రామంలో గృహ నిర్మాణాలపై లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ నిర్మాణా లు ప్రారంభించిన లబ్ధిదారులు 2025 మార్చి లోపు గృహాలను పూర్తి చేయాలని తెలిపారు. కందుకూరు ఎంపీడీవో వెలమూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వివిధ స్టేజీలలో నిలిచి ఉన్న గృహాలను పూర్తిచేస్తే ప్రభుత్వం అందిస్తున్న రూ 1,80,000 నగదును లబ్ధిదారుల అకౌంట్లో జమ చేస్తారని వెల్లడించారు. నిర్మాణంలో ఉన్న గృహాలు మార్చి లోపు పూర్తి చేసుకోకపోతే ప్రభుత్వం అందిస్తున్న నగదు నిలిచిపోయే అవకాశం ఉంటుందన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న లబ్ధిని పొందాలంటే నిర్మాణాలు పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ అధికారులు, వర్క్ ఇన్స్పెక్టర్ ఫయాజ్ ,ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఇమ్రాన్ , గృహ నిర్మాణ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# అధికారుల్లారా సమయపాలన పాటించండి

### ఉదయం 11 దాటుతున్న కార్యాలయంలో అందుబాటులో లేని ఏపిఎం సిబ్బంది





**కొనకనమిట్ల పెన్ పవర్ సెప్టెంబర్ 4**

కొనకనమిట్ల మండలంలోని ప్రజలకు వెలుగు కార్యాలయంలో సేవలు మధ్యాహ్నం తరువాతే అందుతాయి.ఎందుకంటే వెలుగు కార్యాలయంలో సిబ్బందికి సమయపాలన కరువయ్యింది.తమ అవసరాల కోసం రోజువారీ చేసుకొనే పనులు మానుకొని సేవలు వినియోగించుకుందామని వెలుగు కార్యాలయానికి వస్తే తాళాలు తీస్తారు కానీ సిబ్బంది మాత్రం అందుబాటులో లేకుండా ఖాళీ కుర్చీలు దర్శనం ఇచ్చాయి.వివరాల్లోకి వెళ్తే స్థానిక మండల కేంద్రమైన వెలుగు కార్యాలయం సిబ్బంది సమయపాలన పాటించడలేదని చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నిత్యం వెలుగు కార్యాలయానికి 9:30 గంటలకు రావల్సిన అధికారులు బుధవారం 11 దాటుతున్న ఏపిఎం,కార్యాలయం సిబ్బంది ఎవ్వరూ కార్యాలయానికి రాకపోవడంతో అవసరాల నిమిత్తం వచ్చిన పొదుపు మహిళలు కార్యాలయం ఎదుట పడికాపులు కాస్తున్నారు. మహిళలకు అందుబాటులో ఉండాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహిస్తూ.. విధినిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు.ముఖ్యంగా ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతో వెలుగు కార్యాలయం సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినపడుతున్నాయి.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమయపాలన పాటించేలా,పొదుపు మహిళలకు అందుబాటులో ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని మహిళలు కోరుతున్నారు.

# వేరుశెనగ ప్రత్యామ్నాయ పంటగా 80శాతం రాయితీపై ఉలవ విత్తనాలు పంపిణీ





**పలమనేరు సెప్టెంబరు 04,(పెన్ పవర్):**

వేరుశెనగకు ప్రత్యామ్నాయ పంటగా 80శాతం రాయితీపై ఉలవ విత్తనాలు పంపిణీ కార్యక్రమం బుధవారం గంగవరం మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలవద్ద ప్రారంభించామని వ్యవసాయ శాఖ అధికారిణి హేమలత అన్నారు.ఇందులో ఉలవలు విత్తుకోవాలనుకొనే రైతులు సమీపంలోని రైతుసేవా కేంద్రం ఇంచార్జిలను కలిసి ఆధార్ కార్డు,పాస్ బుక్ జిరాక్స్ లను సబ్మిట్ చేసి బయోమెట్రిక్ పద్ధతిలో విత్తనాలను తీసుకోవలసిందిగా తెలిపారు. గంగవరం మండలం పరిధిలోని 18రైతు సేవా కేంద్రాల ద్వారా రాయితీ పైన ఉలవలు విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయన్నారు. ఉలవలు విత్తనాలు ఒక కేజీపూర్తిధర రూ.87కాగా రాయితీరూ.69.60పోగారైతు వాటా రూ.17.40మాత్రమే నన్నారు.ఈ పంపిణీలో ముఖ్య అతిధులుగా టీడీపీమండల అధ్యక్షులు సోమశేఖర్ గౌడ్, కార్యదర్శి ప్రతాప్ కుమార్ రెడ్డి,మరియు గంగవరం పంచాయతీ అధ్యక్షులు ఆనంద్, కార్యదర్శి బాలాజీ సీనియర్ నాయకులు ప్రసాద్ నాయుడు, మాజీ సర్పంచ్ మురళి,యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# నేత్ర దానంతో అంధుల జీవితాల్లో వెలుగు

### డాక్టర్. సౌమ్య స్రవంతి



**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 4**

39వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా కందుకూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు నేత్రదాన పక్షోత్సవాలా సదస్సు ను మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శకుంతల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సమావేశంలో ప్రభుత్వ కంటి డాక్టర్ సౌమ్య స్రవంతి మాట్లాడుతూ మరణించిన వారి నేత్రాలతో అంధులకు చూపు తెప్పించవచ్చుని, దీని కోసం స్వచ్ఛంద సేవా సంస్థలు విరివిగా కృషి చేస్తున్నాయన్నారు. ప్రపంచంలో వున్న అందుల్లో భారతదేశంలో నాలుగవ వంతు ఉండడం అనేది ఆందోళన కలిగించే విషయాన్ని, దీన్ని ప్రజలు లో అవగాహన కల్పించి మరణానంతరం నేతదానం చేయడం అందులకు చూపు కల్పించడం మనందరి బాధ్యతగా భావించాలిని తెలియజేశారు. ఈ అవగాహన సదస్సు అనంతరం 30 మంది నేత్రదానానికి అంగీకార పత్రాలు ప్రభుత్వ కంటి డాక్టర్ సౌమ్య స్రవంతి కి అందించడం జరిగింది.ఈ సదస్సులో డాక్టర్ ఇంద్రాణి, డాక్టర్ వెంకటరెడ్డి, డాక్టర్ కళ్యాణ్, ఇతర వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు రూ. 1లక్ష ఆర్థిక సహాయం




**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 4**

ఆంధ్రప్రదేశ్ లో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలు విజయవాడను ముంచెత్తడంతో జనజీవనం స్తంభించిన సంగతి తెలిసిందే. వరదల్లో చిక్కుకున్న ప్రజలకు సహాయార్థం కందుకూరు నియోజవర్గంలోని ప్రజా ప్రతినిధులు వరద సహాయార్థం రూ. 1 లక్ష డిడిని కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ కు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరదల్లో చిక్కుకున్న ప్రజలకు సహాయం చేయాలనే ఆలోచనతో ఆర్థిక సహాయం అందించటం అభినందనీయమని తెలిపారు. ఆర్థిక సాయం అందజేసిన వారిలో వలేటివారిపాలెం జడ్పిటిసి ఇంటూరి భారతి ( ఇంటూరి హరిబాబు) , కందుకూరు జడ్పిటిసి తొట్టెంపూడి అనసూర్యమ్మ ( తొట్టెంపూడి శ్రీనివాసరావు), కందుకూరు ఎంపీపీ ఇంటూరి సుశీల ( ఇంటూరి మాధవరావు), విక్కిరాల పేట సర్పంచ్ గంగవరపు సునంద( గంగవరపు వెంకట్రావు), కొండి కందుకూరు సర్పంచ్ కుమ్మర బ్రహ్మయ్య, పాలూరు దొండపాడు మాజీ సర్పంచ్ గోసల వెంకా రెడ్డి, ఉలవపాడు కీర్తి చిరంజీవి, ఏకాంబరం విశ్వనాథం లు పాల్గొన్నారు.

# గిద్దలూరు మునిసిపల్ మేనేజర్‌గా బీవీ. రంగారావు

**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 4**



గిద్దలూరు మునిసిపల్ మేనేజర్ గా బీవీ రంగారావు ని నియామకం చేస్తూ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ నుండి ఉత్తర్వులు వచ్చాయి .ఇతను ప్రస్తుతం మార్కాపురం మున్సిపాలిటీ లో గ్రేడ్ -2 రెవెన్యూ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తూ బదిలీ పై గిద్దలూరు నగరపంచాయతీ మేనేజర్ గా బుధవారం విధులలో చేరినారు.

# వరద బాధితులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి





**పెన పవర్ స్టాప్ రిపోర్టర్ బాపట్ల సెప్టెంబర్ 4:**

వరద ఉధృతికి దెబ్బతిన్న కొల్లూరు మండలంలోని పెసర్లంక గ్రామంలో కలెక్టర్ బుధవారం పర్యటించారు. అరవింద వారధి వద్దకు చేరుకున్నారు. కృష్ణా నది వరద ప్రవాహాన్ని జిల్లా కలెక్టర్ వెంకట మురళి, జిల్లా ప్రత్యేక అధికారి శేషగిరిబాబు కలిసి పరిశీలించారు. వారధి వద్ద మూడు రోజుల క్రితం నది కట్టకు పడిన గండిని పరిశీలించారు. పెసర్లంక గ్రామం ప్రధాన రహదారి దెబ్బ తినడంతో మరమ్మత్తు పనులను పరిశీలించారు. యుద్ధ ప్రాతిపదికన మరమ్మతు పనులు చేపట్టాలన్నారు. ప్రజల రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలన్నారు. లంక గ్రామంలోని ఇళ్లలోకి వెళ్లి వరద తాకిడికి దెబ్బతిన్న వస్తువులను పరిశీలించారు. కొన్ని గృహాలు ధ్వంసం కాగా, మరికొన్ని గృహాలు దెబ్బతినడంతో గ్రామ ప్రజలతో మాట్లాడారు. భోజనం, ఆహార పదార్థాల పంపిణీ సక్రమంగా అందుతుందా లేదా అంటూ కలెక్టర్ ఆరా తీశారు. వైద్య శిబిరాలలో సిద్ధంగా ఉంచిన ఔషధాలను పరిశీలించారు. లంక గ్రామాలలోని ప్రజలకు తక్షణమే సహాయక చర్యలు అందించాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఆహార పదార్థాలు ప్రతి ఒకరికి అందేలా చూడాలన్నారు. ఆయా శాఖల వారీగా కేటాయించిన విధులను అధికారులు నిబద్ధతతో పని చేయాలన్నారు. ప్రజలకు వ్యాధులు సోకకుండా వైద్య శిబిరాలు సమర్థంగా నిర్వహించాలన్నారు. లంక గ్రామాలలో వైద్య సిబ్బంది సర్వే నిర్వహించి వైద్య సేవలు అందించాలని జిల్లా ప్రత్యేక అధికారి శేషగిరి బాబు చెప్పారు. పెసర్లంక గ్రామంలో వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించారు. ఇంటింటికి వెళ్లి జ్వరాలపై సర్వే చేయాలన్నారు. అనారోగ్యంతో ఎవరు బాధపడరాదన్నారు. చెత్త తొలగింపు ప్రక్రియను పరిశీలించి, అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. ఆయన వెంట వేమూరు శాసనసభ్యులు, నక్కా ఆనందబాబు, తదితరులు ఉన్నారు.

## మర్రిపాలెం బోడే నాయక్ తండాలో పీఎం జన్మన్ కార్యక్రమం




**పెద్ద దోర్నాల పెన్ పవర్ సెప్టెంబర్ 4**

మండలంలోని బోడే నాయక్ తండ గ్రామ పంచాయతీ పరిధిలోని మర్రిపాలెం చెంచుగూడెం నందు ఐటీడీఏ ఎన్ఆర్ఇజిఎస్ సాంకేతిక సహాయకులు షేక్ లాల అహ్మద్ ఆధ్వర్యంలో పీఎం జన్మన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది వారు మాట్లాడుతూ చెంచులకు పీఎం జన్మని కింద రావలసినటువంటి అన్ని పథకాలను సర్వే నిర్వహించి వారికి అందే విధంగా చూస్తామని తెలియజేయడమైనది చెంచులు యొక్క సమస్యలను తెలుసుకొని అవన్నీ కూడా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పీఎం జన్మని కింద సమస్యలను పరిష్కరిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఐటీడీఏ వెలుగు కోఆర్డినేటర్ కొండపోగు మోహన్ రావు జూనియర్ సాంకేతిక సహాయకులు ఎం వెంకటేశ్వర్లు మరిపాలెం హెచ్ఎం యు కనకయ్య గారు పాల్గొనడం జరిగినది.

## ఆరోగ్యానికి వ్యాయామం ఎంతో అవసరం

హెచ్ ఎం పూర్ణ చంద్రరావు



**చీరాల, సెప్టెంబర్ 04, పెన్ పవర్**

మనిషి ఆరోగ్యవంత మైన జీవితం గడపటానికి, వ్యాయామం ఎంతోఅవసరమ ని, జాంధ్ర పేట బి.వి అండ్ బి. ఎన్. హైస్కూల్ ప్రధానోపాధ్యా యులు పూర్ణచంద్రరావు అన్నా రు. జిమ్ ను ఆయన ప్రారం భించారు.బుధవారం దేవాంగ పురి లో గల బి.వి అండ్ బి. ఎన్. హైస్కూల్ పూర్వ విద్యార్థి బుద్ధి శంకర్ బాబు అందించిన రు.25వేలు ఆర్థిక సహాయం తో, వ్యాయామ పరికరాలతో జిమ్ ఏర్పాటు చేశారు. వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధి పన్నెం కోటయ్య బాబుమాట్లాడుతూ, పరుగులుతీస్తున్న ప్రపంచంలో, మనిషికి వ్యాయామం తప్పని సరి అన్నారు. ఆర్మీ, నేవీ,ఎయి ర్ఫోర్స్, పోలీస్ తదితర ఉద్యో గాలకోసం,ప్రయత్నం చేసే వారి దేహదారుడ్య పరీక్షలకు, ఉప యోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో పి.ఈ.టి. కె.శ్రీని వాసులు, విశ్రాంత ఉపాధ్యా యులు పన్నెం వెంకటేశ్వర్లు, ఎక్స్ సర్వీస్ మెన్ షేక్ జిలాని అధిక సంఖ్యలో వాకర్స్ పాల్గొ న్నారు.

## యువతకు ఉపాధి కల్పించడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్




**కుప్పం పెన్ పవర్, సెప్టెంబర్ 4:**

కుప్పం నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని తెలుగుదేశం పార్టీ కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ అన్నారు . బుధవారం శాంతిపురం మండల పరిధిలోని రాళ్లబుదుగురు ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో ఈ జెడ్ ఐ మార్ట్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ బెంగళూరు వారి ఆధ్వర్యంలో స్వయం ఉపాధి పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ,కడా ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, టిడిపి కుప్పం నియోజకవర్గ ఇన్చార్జి పీ.ఎస్ మునిరత్నం , మండల పార్టీ అధ్యక్షుడు విశ్వనాథ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ... గ్రామ పరిధిలోనే ఆదాయం, ఉపాధి కలిగేలాగా ఒక నూతన కార్యక్రమాని తీసుకొచ్చేందుకు కృషిచేసిన కడా పిడి డైరెక్టర్ వికాస్ మర్మత్ ని ఈ సందర్భంగా అభినందించారు. ఆంధ్ర రాష్ట్రాన్ని పేదరికం లేని రాష్ట్రంగా చేయడమే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమన్నారు. పేదరిక నిర్మూలన కోసం సీఎం చంద్రబాబు పి-ఫోర్ కార్యక్రమాన్ని తీసుకొచ్చినట్లు వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశానుసారం పి-ఫోర్ కార్యక్రమాన్ని పైలెట్ ప్రాజెక్టుగా కుప్పం నియోజకవర్గంలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. గడిచిన మూడు రోజులుగా వరద బాధితులకు నేనున్నా అంటూ భరోసా ఇస్తూ... రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని ఇలాంటి ముఖ్యమంత్రి భారత దేశంలోనే మరెవరు లేరని కొనియాడారు. చంద్రబాబు లాంటి ముఖ్యమంత్రి నాయకత్వంలో పనిచేయడానికి తాము గర్వపడుతున్నామన్నారు. దేశం గర్వించదగ్గ ముఖ్యమంత్రి కుప్పం ఎమ్మెల్యే కావడం మన అదృష్టమని, కుప్పం రూరల్ డెవలప్మెంట్ అథారిటీ ని తీసుకువచ్చి సంవత్సరానికి రూ. 200 కోట్లు కుప్పం నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసరాజు, టిడిపి నేతలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మధ్యాహ్నం 3:30 గంటలకే సచివాలయం




**కొనకనమిట్ల పెన్ పవర్ సెప్టెంబర్ 4**

మండల పరిధిలోని గార్లదిన్నె సచివాలయాన్ని బుధవారం మధ్యాహ్నం 3:30 గంటలకే మూసి వేశారు.ఉదయం 9: 30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన సిబ్బంది మధ్యాహ్నం వరకే విధులు నిర్వహిస్తూ...మధ్యాహ్నం నుండి వెళ్ళిపోతున్నట్లు గ్రామస్థులు తెలియచేశారు.ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాల్సిన సచివాలయం సిబ్బంది పనివేళల్లో మూసి వేస్తే ఎలా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.పలు అవసరాల నిమిత్తం సచివాలయానికి వచ్చిన ప్రజలు సచివాలయం మూసి వేసి ఉండడంతో నిరాశతో వెనుదిరిగారు.అలాగే ఈ సచివాలయంలోని సిబ్బంది సమయానికి హాజరు కారని,సమయపాలన పాటించరని,సరిగా విధులు కూడా నిర్వహించారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ విషయం పై ఎంపిడిఓ వివరణ కోరగా విషయం తన దృష్టికి వచ్చిందని తెలిసిన వెంటనే పంచాయతీ కార్యదర్శి కి షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు,సోషల్ వెల్ఫేర్ కి కూడా మెమో జారీ చేస్తానని తెలియచేశారు.అలాగే మండలంలోని అన్ని సచివాలయాలకు పని వేళల్లో ప్రతి ఒక్కరూ ప్రజలకు అందుబాటులో ఉండాలని,సమయపాలన పాటించాలని హెచ్చరించినట్లు ఎంపిడిఓ శ్రీనివాసమూర్తి తెలియచేశారు.

## ప్రధానోపాధ్యాయులు, యాజమాన్య కమిటీల చైర్మన్, వెల్ఫేర్ అసిస్టెంట్ల,తో సమన్వయ సమావేశము నిర్వహించిన విద్య శాఖ అధికారులు

**కావలి, పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 4**

కావలి మండలం పరిషత్ కార్యాలయంలో ఈరోజు కావలి పట్టణం మరియు రూరల్ మండల పరిధిలోని ప్రధానోపాధ్యాయులు, మరియు వార్డు, గ్రామ, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లకు, పాఠశాల యాజమాన్య కమిటీల చైర్మన్ తో మండల విద్యాశాఖ అధికారి బండి గోవిందయ్య, సిహెచ్ వెంకటసుబ్బయ్య, ఆధ్వర్యంలో సమన్వయ సమావేశము నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల అభివృద్ధి అధికారి ఎస్ శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కావలి పట్టణం,మరియు మండల పరిధిలోని ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయులకు, గ్రామ వార్డు సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లకు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ల పాఠశాల అభివృద్ధి కొరకు చేయవలసిన అంశాలు, %ఖఈఖ%, మనబడి- మన భవిష్యత్, ఆర్ ఓ ప్లాంట్స్ సంబంధించి, శానిటరీకి సంబంధించి కూడా వారు చేయాల్సిన బాధ్యతలు విధులు పై ముఖ్య విషయాలు ఈ సందర్భంగా అందరికీ తెలియపరచడం జరిగింది.



## ఉత్తమ ప్రధానోపాధ్యాయునిగా భవనం బద్రి రెడ్డికి జిల్లా స్థాయి అవార్డు

**వేటపాలెం, సెప్టెంబర్ 04,పెన్ పవర్**



చీరాల నియోజకవర్గ పరిధిలోని, వేటపాలెం మండలం,అక్కాయిపాలెం జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు భవనం బద్రి రెడ్డి, బాపట్ల జిల్లా స్థాయి ఉత్త మ ప్రధానోపాధ్యాయులుగా ఎంపిక అయ్యారు. వీరు ఏ పాఠశాలలో పనిచేసినా,విద్యార్థులకు మంచి విద్యను అందిం చడంతో పాటు, పాఠశాల అభి వృద్ధికి పాటుపడడమే వీరి ఏకై క లక్ష్యం. వీరు గతంలో ఆదినా రాయణపురం పాఠశాలలో హె చ్.ఎం.గా పనిచేసిన కాలంలో, యన్.ఆర్.ఐ.(అమెరికా)మిత్రు ల సహకారంతో, నేటి తరానికి అవసరమైన డిజిటల్ తరగతి గదులు,ఆరు లాప్ టాప్ లతో కంప్యూటర్ లాబ్ ఏర్పాటు, పిల్లలకు కనీస అవసరాలైన వ్రాత పుస్తకాలు, ఏకరూప దు స్తులు, స్పోర్ట్స్ డ్రస్ లు, ఆట వస్తువులు, బ్యాగ్ లు, యం. డి.యం. ప్లేట్లు సమకూర్చడం, ఆరోగ్య పరీక్షలు, రక్త వర్గీకరణ పరీక్షలు, వాక్సినేషన్లు, ధను ర్వాత, కరోనా, స్వైన్ ఫ్లూ ఉచి త మందుల పంపిణి, పాఠశా లకు అవసరమైన ఫర్నిచర్, ఐ టిసి రక్షణ వారి సహకారంతో, వసతి సౌకర్యాలు, యూరిన ల్స్, టాయిలెట్స్, తరగతి గదు ల మరమ్మత్తులు, ఆట స్థలం చుట్టూ, కంచె వేయించడం వం టి ఎన్నో కార్యక్రమాలు చేపట్టా రు. ప్రస్తుతం పని చేస్తున్న అక్కాయి పాలెం జి.ప.ఉన్నత పాఠశాల నందు, యన్.ఆర్. ఐ."పుస్త మిత్ర"ల సహకారం తో లైబ్రరీ పుస్తకాలు, బోధనో పకరణాలు, సరస్వతి విగ్రహం ఏర్పాటు, పట్టభద్రుల సంఘం వారిచే కళావేదిక నిర్మాణం, ఫినిష్ సొసైటి, తన తల్లిదం డ్రుల జ్ఞాపకార్థం హ్యాండ్ వాష్ స్టేషన్, బీరువా, ఉపాధ్యాయు ల సహకారంతో కుర్చీలు, కం ప్యూటర్, ప్రింటర్, బీరువా ఏర్పాటు వంటివి కల్పించారు. వీరి చేతుల మీదుగా యిప్ప టి కి 13 బ్యాచ్ ల యస్.యస్.సి. విద్యార్థులను పంపగా, తను అమెరికాలో ఉన్న సమయం లో, వ్రాసిన ఒక్క 2022 వారు తప్ప, అందరూ మొదటి ప్రయ త్నంలోనే 90శాతం తో పాస్ అయితే, రెండవ ప్రయత్నంలో మిగిలిన వారు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించడం విశేషం. సమాజ పరంగా జేసీ స్, లయన్స్ క్లబ్, రెడ్డి జన సేవా సంఘం లాంటి,స్వచ్ఛంద సేవా సంఘాల సహకారం తో, మెగా మెడికల్ క్యాంపులు, పం టి, కంటి అవగాహన, పరీక్ష లు, క్యాటరాక్టు సర్జరీలు, షు గర్ టెస్టులు, ఉచిత మందుల పంపిణి, పశువైద్య శిబిరాలు, అవగాహనా సదస్సులు నిర్వ హించారు. వీరికి బాపట్లలో సెప్టెంబర్ 5వ తేది, ఉపాధ్యా య దినోత్సవ సందర్భంగా, బాపట్ల లోని అన్నం సతీష్ ప్రభాకర్ కాపు కల్యాణ మండ పంలో జరిగే వేడుకల యందు, జిల్లా కలెక్టర్, విద్యాశాఖ ఆధ్వ ర్యంలో సత్కరించనున్న సంద ర్భంగా, మండల విద్యా శాఖ అధికారులు జె వి సుబ్బయ్య, ఐ పురుషోత్తం లు, పాఠశాల యస్.యమ్.సి.చైర్మన్ చుక్కా లక్ష్మి తనూజ, ఉపాధ్యాయు లు శ్రీనివాసరావు, జయరావు, శ్రీనివాసరెడ్డి, అనూరాధ, అం జమ్మ,బాలసుబ్రమణ్యం, ఖమ రున్నిసా బేగం తదితరులు, ఆయా రంగాల ప్రముఖులు అభినందనలు తెలిపారు.

## వరద బాధితులకు బూరి విరాళం అందించిన కందుకూరు హోటల్ యజమానులు



**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 4**

ఆంధ్రప్రదేశ్ లో భారీ వర్షాల కారణంగా బుడమేరు, కృష్ణా నది వరదల కారణంగా విజయవాడ పట్టణం విలవిలలాడుతుంది. తెలుగుజాతి మొత్తం ఏకమై మానవతా దృక్పథం తోటి బాధితులను ఆదుకొనుటకు ముందుకు వచ్చారు. అందులో భాగంగా మేము సైతం అంటూ కందుకూరు పట్టణ హోటల్ యజమానులు వరద బాధితులకు బూరి విరాళం అందించారు. సూర్య బార్ అండ్ రెస్టారెంట్ యజమాని పిడికిటి వెంకటేశ్వర్లు 10 వేల రూపాయలు, ఆదిత్య గ్రాండ్ హోటల్ యజమాని మర్రిపూడి శ్రీనివాసులు 10వేలు, శ్రీకృష్ణ గెస్ట్ రూమ్స్ యజమాని బక్క మంతుల శ్రీనివాసరావు 10వేలు, న్యూ ఉడ్ ల్యాండ్ హోటల్ యజమాని కలికివాయి కృష్ణ 8వేలు, సరయు హోటల్ యజమాని ఘట్టమైన శ్రీనివాస చౌదరి 7వేలు, స్వర్ణ ప్యాలెస్ లాడ్జి యజమాని డబ్బు కొట్టు మల్లికార్జున 5వేలు చొప్పున బాధితులకు ఆర్థిక సహాయం సౌహార్ధ హృదయముతో ప్రకటించారు. వీరి సేవ గుణాన్ని పట్టణంలోని పలువురు ప్రశంసించారు.

## సబ్ కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన తిరుమణి శ్రీ పూజ




**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 4**

కందుకూరు సబ్ కలెక్టర్ గా తిరుమణి శ్రీ పూజ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె 2022 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని అందరికీ అందుబాటులో ఉంటానని తెలిపారు.


## మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనూష

**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 4**



కందుకూరు మున్సిపల్ కమిషనర్ గా కొర్రపాటి అనూష బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అనూష మాట్లాడుతూ గతంలో కందుకూరులో తన పని చేశానని అన్నారు కందుకూరు మున్సిపాలిటీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు.

## అన్యాక్రాంతమైన దేవస్థానం భూమి స్వాధీనం



**పెన్ పవర్ పామూరు సెప్టెంబర్ 4**

శ్రీ మదన వేణుగోపాల స్వామి దేవాదాయ భూములను ఆక్రమణకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు డిప్యూటీ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి అన్నారు. పట్టణములోని శ్రీ మదన వేణుగోపాల స్వామి దేవాలయాలకు సంబంధించిన సర్వేనెంబర్ 176/2 లో గల 13 .85 ఎకరాల్లో సుమారు కోటి రూపాయలు విలువచేసే దేవస్థానం భూమిలో ప్రైవేట్ వెంచర్లకు వెళ్లేందుకు ఆక్రమణదారులు దేవస్థానం భూమిని ఆక్రమించి దారి వేసుకున్నారు. అక్రమంగా వేసిన గ్రావెల్ రహదారిని డిప్యూటీ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి ఆదేశాలు మేరకు అన్యాక్రాంతమైన భూమిని దేవాలయ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

## నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయించిన ఆకుపాటి వెంకటేష్

**పెన్ పవర్ పామూరు సెప్టెంబర్ 04**

పట్టణములోని అంకాలమ్మ వీధి నందు బుధవారం విద్యుత్ స్తంభాల కొరత ఉండటంతో అంకాలమ్మ వీధి ప్రజలు దృష్టికి తీసుకువెళ్లగా ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ కనిగిరి ఎమ్మెల్యే డా.ముక్కు ఉగ్రనరసింహా రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే బుధవారం అంకాలమ్మ వీధిలో విద్యుత్శాఖ ఏఈ జిలానీ ఆధ్వర్యంలో నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా స్థానికులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయబ్ రసూల్, ఏఈ జిలాని, లైన్మెన్ కలేశా, చిట్టిబాబు, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

